ఈనాడు
వికారాబాద్
సోమవారం 28 ఆగస్టు 2017
16 పేజీలు

దారులకు మహర్దశ

పది కిలోమీటర్ల రోడ్డు.. రూ.10 కోట్లతో పనులు

18 కల్వర్టుల నిర్మాణం



రాఘవాపూర్ గ్రామ సమీపంలో రోడ్డుపై కల్వర్టు నిర్మాణం

న్యూస్‌టుడే,తాండూరు: జిల్లా కేంద్రం వికారాబాద్‌కు అనుసంధానమయ్యే తాండూరు -నాగసముందర్ గేట్ వరకున్న పది కిలోమీటర్ల రోడ్డు పొడవునా రోడ్లుభవనాల శాఖ ఇంజినీర్లు పద్దెనిమిది కల్వర్టుల నిర్మాణం పనులు చేపడుతున్నారు. మొత్తం రోడ్డు విస్తరణకు ప్రభుత్వం రూ.10కోట్లను మంజూరు చేసింది. ఇవే నిధుల ఆధారంగా పనులు జరుగుతున్నాయి. జిల్లాలో వ్యాపార, వాణిజ్య కేంద్రంగా **మిగతా 7 లో...**

రథం.. ప్రగతి పథం!

'ప్రజలకు సురక్షిత మంచినీళ్లివ్వడం మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశం. ఈ ఏడాది డిసెంబరు లోపు ఇన్‌టేక్ వెల్స్, నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలు పూర్తి కావాలి. 2018 జనవరి 1వ తేదీన నూతన సంవత్సర కానుకగా గ్రామీణ ప్రజలకు తాగునీటిని అందివ్వాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్క్ ఏజెన్సీలు రేయింబవళ్లు పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలి'

– కేసీఆర్, ముఖ్యమంత్రి

- వేగంగా మిషన్ భగీరథ పనులు
- ఇంటింటికీ మంచి నీరు
- మిగిలింది నాలుగు నెలలే
- సకాలంలో పూర్తికి అధికారుల కార్యాచరణ



తాండూరులో నిర్మాణంలో ఓవర్‌హెడ్‌ట్యాంకు

న్యూస్‌టుడే, తాండూరు

జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందించేందుకు మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉంది. 18 మండలాల్లోని 374 పంచాయతీలతో పాటు తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీల్లో శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్‌ను వినియోగించి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం ఇంతకు ముందే నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా అన్ని నియోజకవర్గాలకు అవసరమైన నిధులను మంజూరు చేసి పనులను గుత్తేదార్లకు అప్పగించింది. అప్పటికే పైపుల ఏర్పాటు, ట్యాంకుల నిర్మాణం వంటి వాటికి సంబంధించిన పనులు పూర్తి కావడంతో గతేడాది టెండరు పొందిన గుత్తేదారులు గతేడాది మార్చి నెలలో పనులు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 75 శాతం పూర్తయ్యాయి. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో మొత్తం రూ.1,152 కోట్లను ప్రభుత్వం ఈ పథకానికి వ్యయం చేస్తోంది. రెండు మున్సిపాలిటీలతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాలకు కలిపి ప్రతి రోజు 158 ఎం.ఎల్.డి. లీటర్ల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో పైపుల ఏర్పాటు చేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో 30మీటర్ల ఎత్తులో మొత్తం 15 ట్యాంకుల నిర్మించాలని సంకల్పించారు. వీటిలో 13 పూర్తయ్యాయి. కీలకంగా ఉండే నీటి నిల్వకు సంబంధించిన ముఖ్యమైన పనులు వేగంగా జరుగుతున్నాయి. బషీరాబాద్, నవల్గా గ్రామాల్లో చేపట్టాల్సిన ఒక్కో ట్యాంకు నిర్మాణం పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయి. ఎట్టి పరిస్థితిలోనూ వచ్చే డిసెంబరు నాటికి పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో నేడో రేపో ఇక్కడ కూడా పనులు ఊపందుకోనున్నాయి.

- వికారాబాద్ నియోజకవర్గంలో 14 ట్యాంకులకు 11 పూర్తయ్యాయి. నీటి నిల్వకు **మిగతా 7 లో...**

పైపుల అమరిక ఇలా

మిషన్ భగీరథలో రెండు రకాల పైపుల విస్తరణ చేపడుతున్నారు. శ్రీశైలం నుంచి నీటిని తరలించే సమయంలో ఒత్తిడిని తట్టుకునే పైపులు(డీఐ). ట్యాంకుల నుంచి గ్రామాలకు నీటిని సరఫరా చేసే పైపులు(హెచ్‌డీపీఈ) పైపులను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం వీటి విస్తరణ కూడా వేగంగా జరుగుతోంది. తాండూరు నియోజకవర్గంలో 378.75 కిలోమీటర్లకు 291.26 కిలోమీటర్లు విస్తరించారు. 239.066 కిలో మీటర్ల హెచ్‌డీపీఈ పైపులకు 167.89 కిలోమీటర్లు వేశారు.

- వికారాబాద్ నియోజకవర్గంలో 424.42 కిలో మీటర్ల డీఐ పైపులకు 342.907 కిలోమీటర్లు, 300.67 హెచ్‌డీపీఈ పైపులకు 198.19 కిలోమీటర్ల వరకు వేశారు. 12చోట్ల రైల్వే పట్టాల కింద గొట్టాలు వేసే పనులకు ఇప్పటికే 10 చోట్ల పూర్తయ్యాయి. ధారూర్ మండలం స్టేషన్ దారూర్ వద్ద మాత్రం పనులు కొనసాగుతున్నాయి. పరిగి నియోజకవర్గంలోనూ పైపుల ఏర్పాటు వేగంగా కొనసాగుతోంది. కొడంగల్ నియోజకవర్గంలో మాత్రం పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. 105.262 కిలోమీటర్ల డీఐ పైపులకు గాను కేవలం 1.196 కిలో మీటర్లు మాత్రమే పూర్తయ్యాయి. 484.06 కిలో మీటర్ల హెచ్‌డీపీఈ పైపులకు 21.011 కిలోమీటర్లు మాత్రమే పూర్తయ్యాయి.



కోకట్ వంతెన కింద ఏర్పాటు చేయనున్న పైపులు

భవనం లేక.. నిలిచిన వృత్తి శిక్షణ

- రెండేళ్లుగా ఎదురు చూపులు
- నిరుపయోగంగా రూ.3కోట్ల నిధులు

వృత్తి విద్యలో యువతకు శిక్షణ ఇచ్చి వారి భవితకు బంగారు బాటలు వేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. రూ.కోట్లు మంజూరు చేసినప్పటికీ రెండేళ్లుగా శిక్షణ ప్రారంభించే వీల్లేకుండాపోయింది. భవనం లేనికారణంగా వేలసంఖ్యలో యువత వృత్తి విద్యకు దూరమవుతోంది. గత్యంతరంలేక కొందరు అప్పు చేసి వేలాది రూపాయలు ఖర్చుచేసి ప్రైవేటు శిక్షణ కేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. నిధులు మంజూరు చేసినప్పటికీ అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో వృత్తి విద్యకు దూరం కావాల్సి వస్తోంది.

న్యూస్‌టుడే, తాండూరుగ్రామీణ

జిల్లాలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా పేరున్న తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాలు, పట్టణంలోని యువతీ, యువకులతోపాటు పక్కనున్న కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల విద్యార్థులకు వృత్తి విద్యను అందించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందుకు తాండూరు మండలానికి వృత్తి శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేసింది. అయిదు ఎకరాల్లో అనువైన భవనాన్ని నిర్మించేందుకు, ప్రత్యక్షంగా, ప్రయోగాత్మకంగా విద్యార్థులకు నేర్పించేందుకు, బోధించేందుకు అవసరమైన **మిగతా 7 లో...**

జిన్‌గుర్తిలో కేటాయించిన స్థలం



కుదిరేనా సమన్వయం!

- విపణి సిబ్బంది, కమీషన్ ఏజెంట్ల వాగ్వాదం
- తాండూరు వ్యవసాయ విపణిలో పరిస్థితి
- నేడు ఈ- నామ్‌పై కార్యదర్శితో సమావేశం

తాండూరు, న్యూస్‌టుడే

జిల్లాలో రోజూవారీ వ్యవసాయ ఉత్పత్తుల క్రయ,విక్రయాలు నిర్వహించే తాండూరు విపణిలో 'నామ్' సమయాలు కమీషన్ ఏజెంట్లకు సంకటంగా మారాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న సమయాలను మరో గంట వరకు పొడిగించాలని కమీషన్ ఏజెంట్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఉన్నతాధికారులు నిర్ణయించిన సమయాలను మాత్రం మార్చే ప్రసక్తే లేదని విపణి సిబ్బంది వర్గాలు పేర్కొంటున్నాయి. ఈనేపథ్యంలో ఇరువురి మధ్య తరుచూ వాదోపవాదాలు జరుగుతున్నాయి. వ్యవహారం పాలక వర్గం దృష్టికి వెళ్లింది. తాజా పరిస్థితిలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుంటే తప్ప విపణిలో వ్యాపార కార్యకలాపాలు పుంజుకునే వీలు కనిపించడం లేదు.



నామ్ కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశం

రాష్ట్రంలో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ (నామ్) విధానం అమలవుతున్న 44 విపణిల్లో తాండూరు వ్యవసాయ విపణిని కేంద్ర ప్రభుత్వం చేర్చింది. గతేడాది సెప్టెంబరు నెల నుంచి దీన్ని అమల్లోకి తీసుకు వచ్చింది. గ్రామాల నుంచి రైతులు విక్రయానికి తెచ్చే ఉత్పత్తులను వ్యాపారులు మొత్తం ఆన్‌లైన్ **మిగతా 7 లో...**

ఈ రోడ్లు ఇంతేనా....!



మెట్లకుంట రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు



ఏర్పుమళ్ల రోడ్డు దుస్థితి

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: చిన్నపాటి వర్షాలకే మండలం లోని రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. బొంరాస్‌పేట మండలంలో 24 గ్రామ పంచాయతీలుండగా సుమారు 70 వరకు గిరిజన తండాలున్నాయి. మెట్లకుంట, ఏర్పుమళ్ల, దుప్పర్ల, సాలిండాపూర్, మాంతిపూర్ పంచాయతీ గ్రామాలకు తారు రోడ్లు లేకపోవటంతో మట్టిరోడ్లపై ఏర్పడ్డ గుంతల్లో కొద్దిపాటి వర్షం పడినా చాలు మడుగులా మారుతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆటోల యజమానులు వాపోతున్నారు. తండాల రోడ్లయితే అధ్వానంగా ఉండటంతో గిరిజనులు అవస్థలు పడుతూ నిత్యం వివిధ పనులకు పక్క గ్రామాలకు వెళ్తున్నారు. బొంరాస్‌పేట మండల కేంద్రంలోని భూలక్ష్మీ దేవాలయం కూడలి ప్రాంతంలో సిమెంట్‌రోడ్డు పైనే నీరంతా మడుగులా నిలుస్తోంది. తుంకిమెట్లలో జాతీయ రహదారికి పక్కనే నీళ్లు నిల్వగా ఉండటంతో బస్సుల్లో ఎక్కటానికి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. జానకంపల్లి, మద్దిమడుగుతండా, లోతుకుంటతండా ఇలా గిరిజన తండాల అవస్థలు వర్ణనాతీతంగానే ఉంటున్నాయని ఆయా తండాల పెద్దలు వాపోతున్నారు. గిరిజనతండాల రోడ్లు గోతులు లేకుండా మట్టితో బాగుచేయాలని మండలపరిషత్ ఉపాధ్యక్షుడు దేశ్యానాయక్ కోరారు.



భూలక్ష్మీదేవాలయం ప్రాంతంలో రోడ్డుపై నీటి మడుగు

గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

కుల్కచర్ల, న్యూస్‌టుడే: విద్యలో రాణించి గిరిజనులు సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పరిగి శాసన సభ్యులు రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సీఐగా నాగేశ్వర్‌రావు, ఉత్తమ వార్డన్‌గా వెంకట్‌లు ఎంపికయ్యారు. వారిని కుల్కచర్ల మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఐ నాగేశ్వర్‌రావు బీద కుటుంబం నుంచి వచ్చారని, ఈ ప్రాంతంలో పదేళ్ల క్రితం ఎస్ఐగా కూడా సేవలందించారని వివరించారు. ప్రతిభ ఉన్న వారికి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని సీఐని ఆదర్శంగా తీసుకొని గిరిజన యువత అభివృద్ధిలోకి రావాలని సూచించారు. అన్నింటికీ విద్యనే మూలమని అన్నారు.

'ఒక్కటీ ఆచరణ కావడంలేదు'



మాట్లాడుతున్న మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

కొడంగల్, న్యూస్‌టుడే: ఉత్తర కుమారుడు ప్రగల్భాలు ఎలా పలికాడో సీఎం కేసీఆర్ అలాగే పలుకుతున్నారని ఒక్కటీ ఆచరణకు నోచుకోవడంలేదని కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులకు 3 ఎకరాల భూమి, ఎస్టీ, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్‌లు ప్రకటనలు నేటికి అమలుకావడంలేదని ఎద్దేవా చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై చిన్నచూపు చూస్తున్నారని, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ఇచ్చిన జీవో నేటికి అమలుకావడంలేదన్నారు. ఈ విషయంపై తెదేపా, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు ప్రశ్నిస్తున్నా స్పందించడంలేదని తెలిపారు. జిల్లాల విభజనపై అవగాహన లేమితో చేయడం జరిగిందని, కొడంగల్ నియోజకవర్గంను రెండు భాగాలుగా చీల్చడం ఏమిటని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భాజపా, తెదేపా కలసి పోటీచేస్తాయని అమిత్‌షా తెలిపారు. తెలంగాణలో కూడా తెరాస భాజపా కలసి పోటీచేస్తాయా లేదంటే ఉపరాష్ట్రపతికి తెలంగాణ ప్రాంతం నుంచి ఎందుకు మద్దతు పలికారో తెలపాలని డిమాండ్ చేశారు. సుభాష్‌నాయక్, వెంకట్‌రాములుగౌడు, సలీం, శ్రీరాంరెడ్డి, నరోత్తమ్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణంరాజు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకోవాలి

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: దేవాలయాల్లో పనిచేసే అర్చకులు, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లిస్తామని గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేదంటే తాము మరోసారి ఉద్యమం చేయాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆలయ అర్చక, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేతి రంగారెడ్డి హెచ్చరించారు. సనత్‌నగర్, అమీర్‌పేటకు చెందిన పలు దేవాలయాలకు చెందిన అర్చకులు, ఉద్యోగులతో సంజీవరెడ్డినగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర దేవస్థానం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించే విషయంతో పాటు ఇతర డిమాండ్ల విషయంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారులే ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ తమకు స్పష్టమైన హామీ ఇచ్చారని, ఇది గుర్తు చేయడానికి త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలుస్తామన్నారు. 15 రోజుల్లో తమ డిమాండ్ల విషయంలో స్పష్టత ఇవ్వకుంటే మరోసారి ఉద్యోగులందరూ ఉద్యమబాట పట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

సిలబస్‌లో మార్పులు చేయాలి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: గురుకుల సంగీత ఉపాధ్యాయుల సిలబస్‌లో మార్పులు చేయాలని దక్కన్ థియేటర్ స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించింది. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.గోపికృష్ణ మాట్లాడుతూ రంగస్థల కళలు, జానపద కళలు చదివిన విద్యార్థులు సంగీతం అంశాన్ని సిలబస్‌గా ఇవ్వడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. సెప్టెంబరు 1న పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని సిలబస్ మార్పు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యునానీ వైద్యంతో ఆపరేషన్ లేకుండా చికిత్స



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



చికిత్స కోసం వచ్చిన వారు

కొడంగల్, న్యూస్‌టుడే: యునానీ వైద్యంతో ఎలాంటి అపరేషన్‌లేకుండా గుండె బ్లాక్ అయినా లైన్‌ను క్లియర్ చేయవచ్చని యునానీ వైద్యులు సయ్యద్‌జలీల్ హుస్సేన్ అన్నారు. కొందరు డబ్బుల కోసం స్టంట్స్ వేస్తూ లక్షల్లో డబ్బులు గుంజుతున్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పేదలకు వైద్య సేవలను చేయాల్సి అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు 125 మందికి ఉచితంగా యునాని వైద్యం అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎస్ఎమ్. గౌసన్, దాసప్ప, డాక్టర్ రవీందర్, రతన్‌లాల్, నరహారి, అశోక్ కుమార్, ఎండి.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేస్తాం





సమావేశంలో మాట్లాడుతున్న కరణం ప్రహ్లాదరావు, పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు

పరిగి, న్యూస్‌టుడే: త్వరలోనే జిల్లాలో అన్ని కమిటీలను పూర్తి చేసి పార్టీని మరింత బలోపేతంగా మారుస్తామని భాజపా జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు అన్నారు. ఆదివారం పరిగిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రతి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. సెప్టెంబరు 1 నుంచి 7వరకు భాజపా అనుబంధ సంఘాలతో తిరంగా యాత్రను నిర్వహిస్తామన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబరు 17న అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి రాంచందర్, అనిల్‌గౌడ్, పెంటయ్యగుప్త, హరికృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి

విద్యానగర్, న్యూస్‌టుడే: అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా పాలన సాగాలని లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. కావలసినన్ని వనరులు ఉన్నాయని కానీ అవి అందరికి అందడం లేదని ఆయన వాపోయారు. వుయ్ ఎంపవర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాగ్ అంబర్‌పేట డివిజన్ శివం రోడ్డులోని షిర్డీ సాయిబాబా సంస్థాన్ మందిరంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అభివృద్ధికి సమానంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యం



రుక్సానా బేగం

తాండూరు,: ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యమైన ఘటన యాలాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రుక్సానా బేగం(25) తన పిల్లలు ముస్కారన్(6), మహమ్మద్ ఆపాన్(14 నెలలు)లను తీసుకుని శనివారం మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయంలో ఫించన్ కోసం దరఖాస్తు చేసి వస్తానని భర్తకు చెప్పి బయలుదేరారు. రాత్రి అయినప్పటికీ ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో తెలిసిన చోట్ల భార్యా, బిడ్డల కోసం భర్త మహమ్మద్ షబ్బీర్ వాకబు చేశారు. ఫలితం లేకపోవడంతో యాలాల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. తన భార్య, పిల్లలు అదృశ్యంపై కర్ణాటక రాష్ట్రం సేడంకు చెందిన ఫిరోజ్‌పై ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారని ఎస్సై వెంకటేశ్వరగౌడ్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవం.. బంగారు ఓనం

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన 'బంగారు ఓనం' ఉత్సవం ఆకట్టుకుంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ తెలుగు రీజియన్ మళయాళీ అసోసియేషన్స్ (సీటీఆర్ఎంఏ), తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖల సంయుక్తాధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. జానపద సంస్కృతి ఉట్టిపడేలా సాంస్కృతిక అంశాలు ఉర్రూతలూగించాయి. కేరళ వంటకాలూ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తమిళనాడు పూర్వ గవర్నర్ రోశయ్య ముఖ్యఅతిథిగా హాజరై మళయాళీలకు ఓనం శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. దక్షిణభారతానికి కశ్మీర్‌లాంటి అందమైన, అద్భుతమైన పర్యాటక ప్రదేశం కేరళ అని కొనియాడారు. హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పచ్చదనం, విద్య విషయంలో తెలంగాణ కేరళతో పోటీపడుతోందన్నారు.

చిన్న మార్పు... చిన్నారికి పెద్ద మేలు!

చేతుల పరిశుభ్రతలో దాగిన ఆరోగ్య రహస్యం



ఇంటివద్ద చేతులు శుభ్రం చేసుకుంటున్న చిన్నారులు

- పరిగి డివిజన్‌లోని దిర్సంపల్లికి చెందిన అమ్ములు (చిన్నారి) ఎప్పుడూ మట్టిలో ఆడుకుని అదే చేతులతో భోజనం చేసేది. దీనిగురించి తల్లిదండ్రులు అంతగా పట్టించుకునే వారు కాదు. ఓసారి వర్షా కాలంలో వాంతులు చేసుకుంది. స్థానిక వైద్యుడికి చూపించినా ఫలితం లేకుండా పోయింది. హైరానా పడిన తల్లిదండ్రులు నగరంలోని ఆసుపత్రిలో చూపించగా వైద్యులు పరిశుభ్రంపై ఆరా తీశారు. చికిత్స అందించగా చిన్నారి వారం రోజులకు కోలుకుంది. అప్పటినుంచి ఇంటివద్ద చేతులు కడిగిన తర్వాతే భోజనం చేస్తోంది.
- తాండూర్ డివిజన్‌లోని ముంబాపూర్‌కు ఓ విద్యార్థి మలమూత్ర విసర్జన తరువాత అదే చేతులతో తినుబండారాలు తినేవాడు. దీంతో అనారోగ్యానికి గురయ్యాడు. తల్లిదండ్రులు వైద్యం చేయించారు. అపరిశుభ్రత కారణంగా సూక్ష్మ క్రిములు శరీరంలోకి పోయి వ్యాధికి కారణమై ఉంటుందని వైద్యులు తెలిపారు. ఇప్పుడు ఆ విద్యార్థి శుభ్రత పాటిస్తున్నాడు. ఆరోగ్యంగా ఉంటున్నాడు.
- కొడంగల్ డివిజన్‌లోని ఏర్పుమళ్లకు చెందిన నవీన్ కుమార్ ఎప్పుడూ సుస్తీగా ఉంటూ తంచూ పాఠశాలకు గైర్హాజరవుతున్నాడు. ఆరాతీస్తే వ్యక్తిగత పరిశుభ్రత పాటించక బలహీనంగా ఉండి బడికి రావడానికి ఆసక్తి చూపడంలేదు. తల్లిదండ్రులు సైతం ఆరోగ్యం బాగో లేదుకదా అనే ధోరణిలో ఉండేవారు.

న్యూస్‌టుడే, దోమ

ఇలా ఒకరిద్దరే కాదు వ్యక్తిగత పరిశుభ్రత తెలియని చిన్నారులు, విద్యార్థులు ఆరోగ్య చిక్కుల్లో పడిపోతున్నారు. గురువులు బోధించిన అంశాలు అవగాహన చేసుకోలేక పోతున్నారు. దీన్ని గమనించిన ప్రభుత్వం హ్యాండ్ వాష్ పేరుతో చేతుల శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. దీనివల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. పాఠశాలల్లో విద్యార్థులు తప్పనిసరిగా భోజనానికి ముందు చేతులు, కాళ్లు శుభ్రం చేసుకునేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశిస్తోంది. దీనివల్ల సానుకూల ఫలితాలు వస్తున్నాయి. దీనికి సంబంధించి న్యూస్‌టుడే అందిస్తున్న కథనం.



మోత్కూర్‌లో సబ్బుతో చేతులు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు

భోజనానికి ముందు...

పిల్లల ఆరోగ్య సమస్యలను గమనించిన ప్రభుత్వం వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించింది. ప్రాథమిక, ఉన్నతస్థాయిలో చదువుకుంటున్న చిన్నారులకు, పెద్ద విద్యార్థులకు పరిశుభ్రం-ఆరోగ్యం అనే విషయాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చి అమలుకు కృషి చేస్తుంది. దీనికోసం 2015 నుంచి హ్యాండ్ వాషింగ్ (చేతులు శుభ్రం) కార్యక్రమం ఆరంభించింది. మొదట మధ్యాహ్న భోజన సమయంలో భోజనానికి ముందుగా అందరు విద్యార్థులు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం నేర్పించింది. క్రమంగా ఇది అలవాటుగా మారింది. దీంతో నేడు జిల్లాలోని అనేక పాఠశాలల్లో దాదాపుగా ప్రతి విద్యార్థి చేతులుకడిగాకే భోజనం చేస్తున్నారు. పరిశుభ్రత గురించి విద్యార్థులతో కమిటీలు వేసి ప్రాధాన్యం ఇస్తున్నారు.





చేతిరుమాలుతో తుడుచుకుంటున్న విద్యార్థులు

మలమూత్ర విసర్జన తర్వాత కూడా...

చాలా మంది మల మూత్ర చేశాక చేతులు కడుక్కోరు. అవే చేతులతో ఆహార పదార్థాలు తీసుకుంటారు. దీంతో వ్యాధికారక సూక్ష్మ క్రిముల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. ఇలా చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కాదు, ముందే బాల్యం నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటించేందుకు చొరవతీసుకుంటున్నారు. ఉపాధ్యాయులు ఈ విషయాలు పిల్లలకు చెప్పి వారు పాటించే విధంగా చూస్తున్నారు. ప్రతి విద్యార్థి మల మూత్ర విసర్జన తర్వాత చేతులు శుభ్రం చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఇంటా బయటా...

ఒక్క పాఠశాలలోనే కాదు ఇంటా, బయట కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా కృషి చేస్తున్నారు. ఇంటివారికి, చుట్టు పక్కల వారికి అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని చిన్నారులకు సూచిస్తున్నారు. దీంతో చాలమంది విద్యార్థులు చేతులు కడుక్కోనిదే తినడంలేదు. చిన్నారులను చూసి పెద్దవారు సైతం ప్రేరణ పొంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తున్నారు.

కొన్ని నిజాలు

- పాలేపల్లి ప్రాథమిక పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న చందు నిత్యం వ్యక్తిగత పరిశుభ్రతతో చక్కగా బడికి వస్తున్నాడు.
- గుండాల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నేహారిక చేతులు శుభ్రం చేయకుంటే ఇంట్లో ఆహారం ముట్టుకోదు. గతంలో ఎప్పుడూ ఆదరాబాదరాగా మురికి చేతులో తినేదని చేతుల శుభ్రత ద్వారా చాలా మారిందని తల్లిదండ్రులు అంటున్నారు.
- దాదాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సుప్రియ మలమూత్రం తర్వాత సబ్బుతో చేతులు శుభ్రత చేయనిదే ఇంట్లోకి రాదు.
- దోమకు చెందిన చంద్రకళ తాను పరిశుభ్రతను పాటిస్తూనే తోటి వారికి అవగాహన కల్పిస్తోంది.
- కొన్ని చోట్ల తల్లిదండ్రులు పిల్లలకు సబ్బులు కొని ఇస్తున్నారు. చేతిరుమాలు ఉంచుతున్నారు.
- పాఠశాలల్లోనూ సబ్బు, నీళ్ళ, రుమాలు అందుబాటులో ఉంచి శుభ్రతను పాటిస్తున్నారు.

మొదట్లో తెలియలేదు

– వరవాణి. 8వ తరగతి ఆంగ్ల మాధ్యమం, దాదాపూర్



వ్యక్తిగత పరిశుభ్రత గురించి మొదట్లో అవగాహన లేక పోయేది. పాఠశాలలో చెప్పడంతో అలవాటుగా మారింది. తోటివారికి చెప్పి అవగాహన కల్పించా. అంతకు ముందు దీనిపై అవగాహన లేక ఎప్పుడూ అపరిశుభ్ర చేతులతోనే భోజనం చేసే వాళ్లం. దీంతో అనారోగ్య సమస్యలు వచ్చేవి.

బాగా అర్థం చేసుకున్నా..

– ఆకాష్, 6వ తరగతి, పాలేపల్లి



మొదట్లో మట్టిలో ఆడాక అదే చేతులతో తినేది. దీంతో చర్మంపై దురద వచ్చేది. ఇప్పుడు చేతులు కడుక్కోనిదే ఏ పదార్థం ముట్టుకోను. దీంతో దురద మాయమైంది. మా సార్లు చెప్పే విషయాలు బాగా అర్థం చేసుకుంటున్నా. పాఠశాల, ఇంట్లో కూడ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నా. అమ్మానాన్నలకు విషయం చెప్పా. వారు సంతోషించారు.

మట్టి గణపయ్యకు జేజేలు..!

ఆరేళ్లుగా కొనసాగుతున్న ప్రతిష్ఠాపన



లాహోటి కాలనీలో..



దౌల్తాబాద్‌లో కుమ్మరి యువజన సంఘం ఆధ్వర్యంలో..

దౌల్తాబాద్, కొడంగల్: మట్టి వినాయకులను నెలకొల్పి పర్యావరణ రక్షణకు అందరూ కృషి చేయాలని దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ప్రచారం చేస్తుండగా వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం కుమ్మరి యువజన సంఘం ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. వీరితో పాటు కొడంగల్ మండల కేంద్రంలోని బాకారాం వీధిలో గత 5 సంవత్సరాలుగా మట్టివినాయకుడిని ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. అలాగే పట్టణంలోని లాహోటికాలనీలో విద్యావంతులు, ఉద్యోగులు అంతా కలసి మట్టి వినాయకుడిని ఏర్పాటు చేస్తూ తమవంతు పర్యావరణ పరిరక్షణ చేస్తున్నారని స్థానికులు చెప్పారు. కేవలం తాము మట్టి ప్రతిమల్ని ప్రతిష్ఠించడమే కాకుండా కృత్రిమ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడి తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రచారం చేస్తున్నామని పేర్కొంటున్నారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని చెబుతున్నారు.



బాకారాం వీధిలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు

పరిగి

ఒకటిన ఉద్యోగుల సామూహిక సెలవు

పూడూరు: వచ్చే సెప్టెంబరు ఒకటిన ఉద్యోగులు చేపట్టిన సామూహిక సెలవును విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విఠల్ తెలిపారు. ఆ రోజు అన్ని శాఖల ఉద్యోగులు సామూహికంగా సెలవుపెట్టి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలన్నారు. ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పింఛన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత విధానాన్ని చేపట్టేవరకు ఉద్యోగులు పోరాడాలని చెప్పారు.

28న కేజీబీవీ సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

కోస్గి, న్యూస్‌టుడే: కేజీబీవీ సమస్యలపై ఈనెల 28న కలెక్టర్ కార్యాలయాల ఎదుట చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి యూటీఎఫ్ మద్దతు పలుకుతుందని కోస్గి మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 10వ పీఆర్సీని అనుసరించి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలు పెంచాలని, విద్యాశాఖలోని మహిళ ఉపాధ్యాయులకు వర్తించే అన్నిరకాల సెలవులను వర్తింప చేయాలన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని, ఆరోగ్యకార్డులు అందించాలని అన్నారు.

చెత్త దిబ్బలు కరవు...

డంపింగ్ యార్డులు లేక వీధులలో అపరిశుభ్రత

పొంచిఉన్న వ్యాధులు!



కుల్కచర్లలో రోడ్డుకు పక్కనే పారబోసిన చెత్త

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే:

స్వచ్ఛతతోనే గ్రామాలన్నీ ఆరోగ్యవంతమైనవిగా మారతాయి అని చెప్పే అధికారులు డంపింగ్ యార్డుల నిర్మాణాలు చేపట్టడం లేదు. దీంతో గ్రామాలలో చెత్త రహదారుల వెంబడి దర్శనమిస్తుంది. అధికారులు, ప్రజా ప్రతినిధుల చెప్పే మాటలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. నియోజక వర్గంలో పరిగి 22 గ్రామ పంచాయతీలు, దోమ 21, పూడూరు 22, కుల్కచర్ల 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నియోజకవర్గంలో మొత్తం 89 గ్రామ పంచాయతీలలో సుమారుగా 2.34 లక్షలకు పైగా ప్రజలు నివసిస్తున్నారు. మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో ఎక్కడా పూర్తి స్థాయిలో చెత్తను పారబోయడానికి పూర్తి స్థాయిలో డంపింగ్ యార్డులను నిర్మించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టడానికి అవకాశం ఉన్నప్పటికీ స్థల సేకరణపై అధికారులు దృష్టి సారించడం లేదు. దీంతో డంపింగ్ యార్డుల నిర్మాణం కలగా మారింది. కొన్ని గ్రామాలలో డంపింగ్ యార్డుల నిర్మాణం పనులు ప్రారంభించినా అవి అసంపూర్తిగానే ఉన్నాయి. దీంతో గ్రామాలలో ప్రజలు చెత్తను ఎక్కడ పారబోయాలో తెలియక ఇళ్ల మధ్యనే చెత్తను పారవేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా డంపింగ్ యార్డు నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఎనిమిది వందల పని దినాలను కల్పించడంతో పాటు ఒక్కో డంపింగ్ యార్డు నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించింది. ఇరవై ఐదు మీటర్ల పొడవు, పదిహేను మీటర్ల లోతు తీయాలన్న నిబంధనను విధించారు. గతంలో ఉపాధి హామీ సిబ్బంది గ్రామ పంచాయతీ అధికారుల నుంచి ప్రతి పాదనలు స్వీకరించారు. గత సంవత్సరం ఈ నిర్మాణాల కోసం స్థలాల పరిశీలను కూడా చేపట్టారు. కేవలం ఒక్క సాల్వీడ్ గ్రామంలోనే డంపింగ్ యార్డును నిర్మించారు. సక్రమంగా నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షం కురవడం వలన మట్టి కొట్టుకు వచ్చి చేరింది. అంతే కాకుండా ఈ డంపింగ్ యార్డును ఉపయోగించకపోవడంతో నిరుపయోగంగా మారింది.



సాల్వీడ్‌లో నిరుపయోగంగా డంపింగ్ యార్డు

అనేక అనర్థాలు

చెత్త, ఇతర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయడం ద్వారా చాలా అనర్థాలు జరిగే అవకాశం ఉంది. ఎక్కువగా వ్యర్థాలు కుళ్ళిపోయి దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుంది. కోళ్ల వ్యర్థాలు ఆసుపత్రుల నుంచి వచ్చిన వ్యర్థాలతో ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయి. ఆసుపత్రుల వ్యర్థాలపై వాలిన ఈగలు మనం తినే ఆహారం పదార్థాలపై చేరితే ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టకపోయినా సరే గ్రామాలలో వీధులలో చెత్త కుండీలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇళ్ళ మధ్యనే..

గ్రామాలలో సక్రమంగా డంపింగ్ యార్డుల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ప్రజలు చెత్తను ఎక్కడ పారబోయాలో తెలియక ఇళ్ళ మధ్యనే వేస్తున్నారు. పారబోసిన చెత్తను తరలించడంలో గ్రామ స్థాయి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కుల్కచర్ల గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టకం పోవడంతో పాఠశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలోనే ఇష్టారీతిన చెత్తను పారబోస్తున్నారు. సాల్వీడ్ గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నా అది ఎందుకూ పనికిరాకుండా పోయింది. కేవలం చూడటానికి మాత్రమే డంపింగ్ యార్డు అన్నట్లుగా ఉంది. కుల్కచర్ల గ్రామంలో చాలా చోట్ల వీధుల వెంబడి చెత్త కనిపిస్తుంది. తహసీల్దార్ కార్యాలయంకు వెళ్ళే మార్గంలో రోడ్డుకు పక్కనే రోజు రోజుకు కుప్పలుగా చెత్త పారవేస్తున్నారు. దీంతో రోడ్డు పక్క నుంచి వెళుతున్న వారికి భరింపరాని దుర్వాసన వెదజల్లుతుంది.

తగు చర్యలు తీసుకుంటాం

- సురేష్‌బాబు, ఇంఛార్జి ఎంపిడీఓ

గ్రామాలలో చెత్తను తరలించే విధంగా అన్ని ఏర్పాట్లను చేపడుతున్నాం. గ్రామాలలో డంపింగ్ యార్డుల నిర్మాణ సమస్యను ఉన్నది వాస్తవమే. సరైన స్థలాలు లేకపోవడం ద్వారానే నిర్మాణాలు చేపట్టడం ఇబ్బందిగా మారింది. కొన్ని చోట్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. పూర్తి స్థాయిలో డంపింగ్ యార్డులను నిర్మించే విధంగా కృషి చేస్తున్నాం.

రుషి పంచమి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న రఘురాంరెడ్డి కుటుంబం

సోమన్‌గుర్తి(పూడూరు): రుషి పంచమి సందర్భంగా ఆదివారం సోమన్‌గుర్తిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికులు రఘురాంరెడ్డి కుటుంబంచే భైరవున్ని తయారు చేసి సమీపంలోని పుట్టవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుషి పంచమికి ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆచరించి పూజలు చేయాలని ఆయన చెప్పారు. అనంతరం గ్రామంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు నర్సింహులుగౌడ్ తదితరులున్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

పరిగి, న్యూస్‌టుడే: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సర్వశిక్ష అభియాన్ ఐకాస అధ్యక్షుడు వెంకట్రాములు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా ప్రత్యేక గుర్తింపు లేకుండా పోయిందని చెప్పారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బసిరెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐకాస రాష్ట్ర బాధ్యుడు రవికుమార్, వెంకటేష్, ప్రభాకర్, శ్రీశైలం మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని చెప్పారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని ప్రతి ఉద్యోగికి ఆరోగ్య కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

బొంరాస్‌పేట: మండలంలోని రేగడిమైలారంలో మతిస్థిమితంలేని యువకుడు రాజు(32) విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఆదివారం ఊరుకు సమీపంలోని వ్యవసాయ పొలం దగ్గర తీగలు పట్టుకోవటంతో మృతిచెందినట్లు చెప్పారు. పినతల్లి చంద్రబాయి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ముందంజ

కోస్గి, న్యూస్‌టుడే: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎప్పుడూ ముందుంటుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంతో చర్చించి ఇప్పటి వరకు ఎన్నో సమస్యలను పరిష్కరించి, ఉపాధ్యాయ, ఉద్యోగులకు పలు ప్రయోజనాలు కలిగించిందన్నారు. 398 వేతన ఉపాధ్యాయులకు త్వరలో నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరీ, సీపీఎస్ విధానం రద్దు అంశాలే ప్రధాన ఎజెండాగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నారాయణగౌడ్, నాయకులు దానంసుధాకర్, శ్యాంబాబు, రవిప్రకాష్, పాపిరెడ్డి, రమేష్, మధుసుధన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న రాములునాయక్ తదితరులు

కుల్కచర్ల: అనేక ఏళ్లుగా గిరిజన తండాలు వెనుకబాటుకు గురవుతూనే ఉన్నాయని, వాటిని అభివృద్ధిలోకి తీసుకుపోవలసిన బాధ్యత ప్రభుత్వం ఉందని లంబాడి సేన రాష్ట్ర నాయకులు రాములునాయక్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ జానకీరాంతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తండాలలో కనీస సౌకర్యాల లేక గిరిజనులు అత్యవసర సమయాల్లో ఇతర చోట్లకు ప్రయాణించాల్సి వచ్చిన సందర్భాలో ఇబ్బందులకు గురవతున్నారని చెప్పారు. రహదారుల సౌకర్యం, విద్యాభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన తదితర వాటిపై దృష్టిని సారించాలని చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్పు చేసేందుకు కార్యాచరణను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. తద్వారా ప్రత్యేక నిధులు మంజూరుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామ పంచాయతీలుగా చూడాలన్న గిరిజనుల కళను సాధ్యమైనంత త్వరగా సాకారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో గిరిజనులు అన్ని రంగాల్లోను రాణించాలని సూచించారు. విద్యాపరంగా ఎప్పుడైతే ముందకు వస్తారో అప్పుడే అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. ఈ దిశగా లంబాడి సేన ముందుకు వెళుతుందని చెప్పారు. కార్యక్రమంలో లంబాడిసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గౌడలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న సురేందర్‌గౌడ్

ఎన్కెపల్లి(పూడూరు): గౌడలు ఐక్యతగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బి, సురేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఎన్కెపల్లి సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం మండల గౌడ సంఘం సమావేశం జరిగింది. సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గౌడ కులస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గౌడలు ఎంతో మంది వివిధ రంగాల్లో పేరుగాంచి ఉన్నప్పటికీ ఐక్యత లేక పోవటంతో ప్రయోజనాలు దక్కటం లేదన్నారు. పేద కుటుంబాల పిల్లల చదువులు, పెళ్లిళ్లకు సంఘం పక్షాన అండగా ఉండాలని ఆయన కోరారు. రాజకీయంగా వచ్చిన అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరూ కలిసికట్టుగా ఉంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే ఫలాలు దక్కుతాయని చెప్పారు. ఐక్యత లోపిస్తే నష్టమే తప్ప వచ్చేదేమి లేదన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుధాకర్‌గౌడ్, దయానంద్‌గౌడ్, బస్వరాజ్‌గౌడ్, సదానంద్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సిములుగౌడ్, లాలయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్ తదితరులున్నారు.

కండ్లపల్లిలో యువకుల స్వచ్ఛభారత్



రోడ్డుపై మట్టిని తొలగిస్తున్న యువకులు

కండ్లపల్లి(పూడూరు): మండల పరిధిలోని కండ్లపల్లికి చెందిన యువమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. వీధుల్లో ఊడ్చుతూ చెత్తాచెదారాన్ని తొలగించారు. అంతర్గత మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తీసి శుభ్రం చేశారు. రోడ్డుపై మట్టిని తొలగించి ట్రాక్టర్‌లలో పోసి గ్రామానికి సమీపంలో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. సంఘం అధ్యక్షులు మల్లేశం సభ్యులు ఉన్నారు.

పరిగి

పీఆర్టీయూ నూతన కార్యవర్గం

పరిగి, న్యూస్‌టుడే: పరిగి మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షునిగా ఇ.విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఉస్మాన్‌అలీ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షునిగా శ్రీశైలం, బి.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షులుగా కె.రుక్మిణి, కార్యదర్శులుగా అనురాధ, తస్లీం, రవీందర్, జయపాల్‌రెడ్డి, ఎం.నర్సిములు, నర్సింహ్మారెడ్డి, బాలక్రిష్ణ, లాలయ్య ఉన్నారు. ఉపాధ్యక్షునిగా శ్యాంసుందర్, రఘువీర్, ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, బలరాం, మధుకర్‌రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


శిర్డీసాయిబాబా కాలనీలో పూజలు


మిట్టకోడూరులో యువకులు


మోత్కూర్‌లో పూజల నిర్వహణ

గణపయ్యకు ఘనంగా ప్రత్యేక పూజలు


దోమలో చిన్నారుల సందడి

పరిగి, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా మైకుల్లో వినాయకుని పాటలు హోరెత్తిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలు మండపాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా భజనలు చేస్తున్నారు. రంగురంగుల విద్యుత్తు దీపాలతో మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రజలు ప్రసాదాలను తయారు చేసి పూజలు అనంతరం పంపిణీ చేస్తున్నారు. సయ్యద్ మల్కాపూర్, మిట్టకోడూరు, రాఘవాపూర్, పరిగి, నస్కల్, రంగంపల్లి, ఇబ్రహీంపూర్, సయ్యద్‌పల్లి తదితర గ్రామాల్లో పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల విగ్రహాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

కుల్కచర్ల గ్రామీణ: మండల పరిధిలోని అంతారం, ముజాహిద్‌పూర్, సాల్వీడ్ గ్రామాలలో గణనాథునికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల దగ్గర ప్రతిష్ఠించిన వినాయక ప్రతిమలకు రకరకాల నైవేద్యాలను సమర్పిస్తున్నారు. సాయంత్రం సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక భజనలు చేస్తున్నారు. 11 రోజుల పాటు వినాయక ఉత్సవాలు కొనసాగుతాయని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా పలువురు తమ ఇళ్ళల్లో వినాయక ప్రతిమలను నెలకొల్పి పూజలను కొనసాగిస్తున్నారు.

పూడూరు: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయకులు నిత్య పూజలు అందుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కుటుంబ సమేతంగా అభిషేకాలు చేయించటంతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ప్రత్యేక భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు జరుగుతున్నాయి. పూడూరు మండల కేంద్రంలోని సోమలింగేశ్వర ఆలయంలో ఆదివారం విద్యార్థులు భగవద్గీత పఠనం చేశారు.


ఇప్పాయిపల్లిలో...

కుల్కచర్ల, న్యూస్‌టుడే: కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లిలో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. గత మూడు రోజులుగా పూజలందుకున్న గణనాథుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వాహనం ఏర్పాటు చేసుకుని బాజాభజంత్రీల మధ్య యువత ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఆయా కాలనీల మీదుగా శోభాయాత్రను నిర్వహించిన నిర్వాహకులు స్థానికంగా చెరువులో నిమజ్జనం చేశారు.


కుల్కచర్లలో రజక సంఘం ఆధ్వర్యంలో..

కుల్కచర్ల: ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండపాలను అందంగా అలంకరిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

దోమ: మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని వేద పండితుడు శ్రీకాంత్‌రావు అన్నారు. ఆదివారం దోమ మండలం మోత్కూర్‌లో వినాయక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం రకరకాల ఒత్తిళ్లతో మానసికానందం లేకుండా పోతుందన్నారు. ఇలాంటి తరుణంలో భక్తి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటే మంచి ప్రయోజనం కల్గుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. దోమలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహానికి చిన్నారులు పూజలు చేశారు.


సోమలింగేశ్వర ఆలయంలో పఠనం చేస్తున్న విద్యార్థులు


పూడూరులో పూజలు చేస్తున్న విద్యార్థులు


అంతారంలో పూజల్లో పాల్గొన్న చిన్నారులు

ఉత్సవాలను ప్రశాతంగా నిర్వహించండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై కృష్ణ

పరిగి: ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు సహకరించాలని ఎస్సై కృష్ణ అన్నారు. ఆదివారం ధర్మశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండపాల వద్ద రాత్రి పూట నిఘా ఉంచాలని శాంతీయుతంగా నిర్వహించుకునేందుకు సహకకరించాలని చెప్పారు. అనంతరం విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.భీమయ్య, ఎం.నాగేశ్వర్ మాట్లాడుతూ నిమజ్జన సమయంలో శోభాయాత్రను స్వాగత కార్యక్రమానికి తీసుకురావాలని సూచించారు. బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్, టి.వెంకటేష్, కె.హన్మంతు, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ధర్మశాల ప్రదేశంలో లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం ఏర్పాటుకు సత్యనారాయణ ముందుకు రావడంతో ఆయన్ను పలువురు అభినందించారు.

కల్యాణలక్ష్మితో పేదలకు మేలు


చెక్కును అందజేస్తున్న భాస్కర్

పరిగి: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో నిరుపేదలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, సయ్యద్‌మల్కాపూర్ సర్పంచి ఎస్.భాస్కర్ అన్నారు. ఆదివారం అదే గ్రామానికి చెందిన సోమన్‌గుర్తి కిష్టమ్మకు రూ.75,116 కల్యాణలక్ష్మి, గౌసియా బేగంకు రూ,51వేలు షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అర్హులైన పేదలందరూ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సకాలంలో డబ్బులు అందించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి


బహుమతి ప్రదానం చేస్తున్న హరీశ్వర్‌రెడ్డి

పరిగి: విద్యార్థులు లక్ష్యంతో చదువుకుని ముందడుగు వేయాలని మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అన్నారు. పల్లవి విద్యాలయం విద్యార్థులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి దశ ముఖ్యమైందని ఒక లక్ష్యంతో ముందుకు సాగితే విజయావకాశాలు ఉంటాయని చెప్పారు. విద్యాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందజేస్తున్నామని అన్నారు. కళాశాల విద్యార్థుల కోసం డిసెంబరు నుంచి మార్చి వరకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తామని చెప్పారు. రానున్న వేసవిలో ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇప్పిస్తామని తెలిపారు. బైపీసీలో ఉత్తమ మార్కులు సాధించిన కె.మౌనికకు బహుమతి ప్రదానం చేసిన ఆయన మెడిసిన్ వరకు చదివిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు, విద్యార్థి ఐకాస కన్వీనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో సాగు ముమ్మరం

పాలేపల్లి(దోమ), న్యూస్‌టుడే: మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షం రైతుల్లో ఆశలు రేకెత్తించింది. సంప్రదాయ వరిసాగుకు నీళ్లు చాలవని భావించిన వారు ఆదివారం కరిగెట చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాగే వర్షాలుపడితే పొట్టకూటికైనా గింజలు పండించుకుంటామని పేర్కొంటున్నారు. దీంతో మండల పరిధిలోని పాలేపల్లి, దిర్సంపల్లి, ఐనాపూర్ గ్రామాల్లో గొట్టపు బావుల కింద కరిగెట చేస్తున్నారు.

కుల్కచర్ల: మండల పరిధిలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. రైతులు సంతోషం వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైన తరవాత ఇన్నాళ్లకు ఓ మోస్తరు వర్షం అరగంట పాటు కురిసింది. పలుచోట్ల నీళ్లు నిలిచాయి. శనివారం సాయంత్రం కూడా వర్షం కురిసింది. గత రెండు నెలలుగా కూడా సరైన వర్షాలు ఈ ప్రాంతంలో కురవలేదు. ఎక్కడా కూడా నీటి జాడకన్పించని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే మొక్కజొన్న పంట చాలా వరకు దెబ్బతింది. ఒ వైపు అడవి పందుల బెడద దెబ్బతీయంగా మరో వైపు సరైన వర్షాలు లేక పంటలు దెబ్బతిన్నాయి. గత రెండు రోజులుగా ఆశించిన వర్షం కురుస్తుండటంతో నీటి నిల్వకు ఆస్కారం ఏర్పడుతోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


పొలంలో కరిగెట నిర్వహణ

‘ఉపాధి కల్పించడంలో ప్రభుత్వ విఫలం’

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తెరాస ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవనంలో నిర్వహించిన సమాఖ్య సమావేశంలో మాట్లాడారు. అమరుల ఆశయాలను నెరవేర్చడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/- per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

WANTED DEALERS/AGENTS

AYHC Pharmacy (ప్రొడక్ట్స్) Hyderabad మెడికల్ షాప్స్ సప్లై/ కలెక్షన్ డిస్ట్రిబ్యూటర్స్ పెట్టుబడిపై 40% ఆదాయం 8500906282.

BUSINESS OFFER

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 77308 39945.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 95818 86892.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57458.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 98854 36759.

ARCHITECT & ENGINEERS

HMDA/ GHMC/ DTCP. Building Plans & Designs, Layout Permissions Online Submissions / Approvals LRS Shortfalls. 9030745554.

AYURVEDIC

AYHC ఆయుర్వేద పంచకర్మ క్లినిక్ @ 1999 నడుము, మెడ, వెన్నెముక సయాటికా కీళ్ల మోకాళ్ళ నొప్పులకు ఆపరేషన్ అవసరం లేకుండా అద్భుత చికిత్స @ నల్లకుంట హైదరాబాద్ 9652494045

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

FLAT FOR SALE

S.Ft 2,800/- లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్‌వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565.

HOUSE FOR SALE

Deendayal Nagar, Old Safilguda, North Facing Indp. Houses 112 Sq.ys 3 floors Ph: 8639859817, 9885796021.

PLOT FOR SALE

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటిస్థలం హైదరాబాద్ (రామోజీ ఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ సమీపంలో NH:9, క్లి॥టైటిల్ స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444.

SHOP FOR SALE

వికారాబాద్ పట్టణం, రామయ్యగూడ రోడ్, ప్రిన్స్ లాడ్జి ఎదురుగా గల G+2 షాప్ మరియు రామయ్యగూడ హనుమాన్‌మందిర్ ప్రక్కన 343 గ॥ల ఈస్ట్, సౌత్‌ఫేస్ ప్లాట్ అమ్మబడును. సెల్: 9440435820

JOBS

Wanted Employes for News channel (1)Editors/ Sub-Editors (Eng/Tel), Dtp operators (Eng/Tel) Graphic Designers & Video Editors Exp Candidates Preferred Sal; 12k-25k news Developers Qual; B.Tech/ MBA/MCA/Any degree (Freshers can also Apply) ✆ 8106573076 @Hyderabad

Wanted Freshers. Earn 10000/- with Free Hostel. Qu: Inter/Degree age: 18-26. Cont: 7730005680, 9133979793

Wanted Salesman (2)/ Driver (2) for Patanjali. Location Secbad & Abids. Salary 10000 to 12000 Contact 9866256230

Oasis Company In Hyd Permanent Job Office Staff/ Managers M/F A: 18-28 Q: 10-PG Income: 12,500 to 35,500 Hostel Free ✆ 7207774778

Nirmaan Is Hiring For Project Managers/ Coordinators (Nlg, Guntur, Hyd) 2-5 Yrs Exp. ✆: 9912456348, thehr.vhl@gmail.com

UBER BIKE TAXI: మీ 2-వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (MALES). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ - 9030225252.

Wanted: 9/8/7/6, తరగతులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు రాష్ట్ర సిలబస్‌కు అనుగుణంగా కోర్సుమెటీరియల్, రాయుటకు (E.M/ T.M) ✆ 040 - 23710657/ 8142399997

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రిఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

MARKETING / SALES

Wanted Mktg Executives M/F for Promotion of Home Cleaning Liquids, Sal + Incentive + Veh Allowance. 8978216189/ 9133340953.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గిరిపుత్రులకు ఆర్థిక చేయూత

2017-18 సంవత్సరానికి రాయితీ రుణాలు రూ.6.37 కోట్లు ● 560 మందికి 445 యూనిట్లు లక్ష్యం

న్యూస్‌టుడే, వికారాబాద్ టౌన్

మారుమూల తండాల్లో జీవినం సాగించే గిరిపుత్రుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతోంది. గిరిజన సమగ్రాభివృద్ధి పథకం కింద అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి వివిధ రంగాలో వారికి చేయూత అందించేందుకు ప్రణాళికలు రూపొందించింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా 445 మంది గిరిజనులకు ప్రయోజనం కలిగించేలా ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఇందులో భాగంగా జిల్లాకు రాయితీ రుణాలు కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో జిల్లాలో ఏళ్ల నుంచి ఉపాధి లేకుండా ఎదురూ చూస్తున్న గిరిజనులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే సర్కారు ఇచ్చే రాయితీ నిధులు రూ. 6.37 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన జిల్లాగా ఏర్పాటైన తర్వాత పెద్ద ఎత్తున యూనిట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం అవుతోంది.



గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ భవనం

వివిధ యూనిట్ల మంజూరు..

ఈ పథకం కింద నిరుద్యోగ గిరిజనులకు ఆసక్తి ఉన్న రంగాలలో ఉపాధి కల్పించనున్నారు. ప్రధానంగా ఐదు రకాల యూనిట్లను లబ్ధిదారులకు కేటాయించనున్నారు. వ్యవసాయం, పశుపోషణ, వ్యక్తిగత, ఉపాధి, వాహన రుణాలు మంజూరు చేయనున్నారు. వీటిని శిక్షణ నైపుణ్య రుణాల పేరుతో నిరుద్యోగులకు అందించనుంది.

వ్యవసాయం: సౌరశక్తి పంపు సెట్లు, ఎద్దుల కొనుగోలుకు రుణాలు ఇవ్వనున్నారు.

పశుపోషణ: 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఒక యూనిట్‌గా మంజూరు చేస్తారు. పది ఆడ గొర్రెలు, ఒక మగ గొర్రెలతో మరో యూనిట్‌గా పరిగణిస్తారు. మేకలు, కోళ్లు తదితర వాటిని కొనుగోలు చేసుకోవడానికి రుణాలు ఇవ్వనున్నారు. ఈ విభాగంగలో 160 యూనిట్లకు రూ. 1.39 కోట్లు అందచేయనున్నారు.

వ్యక్తిగత రుణాలు: వ్యక్తిగత రుణాల కింద కిరాణ దుకాణం, పుస్తకాల దుకాణం, గాజుల వ్యాపారం, బంజారా దుస్తుల తయారీలకు రుణాలు మంజూరు చేయనున్నారు. మొత్తం 232 యూనిట్లకు రూ. 3.18 కోట్లు రాయితీ వర్తింప చేయనున్నారు.

వాహనరంగం: శిక్షణ తీసుకుని అర్హులైన చోదకులకు వాహనాలు కొనుగోలు చేయడానికి రుణాలు అందించనున్నారు. ఇందులో భాగంగా 15 యూనిట్లకు రూ. 75 లక్షలు కేటాయించారు.

దరఖాస్తులు ఇలా..

గిరిజనులు రాయితీ ఉపాధి రుణాలు పొందేందుకు సంబంధిత శాఖ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైనులో దరఖాస్తు చేసుకున్న వారు వాటి నకలు పత్రునలు ఆయా మండలాల్లోని ఎంపీడీఓలకు సమర్పించాలి.

ఆన్‌లైనులో దరఖాస్తులు స్వీకరిస్తున్నాం

- సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి

గిరిజనుల స్వయం ఉపాధికి రాయితీపై రుణాలను అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. అర్హత కలిగిన వారికి రుణాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అర్హులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

అనైతిక మార్గాల వల్ల అప్రతిష్ఠ



మాట్లాడుతున్న నాగేందర్‌గౌడ్



బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సద్భావన ర్యాలీ

వికారాబాద్: అనైతిక మార్గాల వల్ల అప్రతిష్ఠపాలు కావాల్సి వస్తుందని విద్య, సంక్షేమ, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర అధ్యక్షుడు నాగేందర్‌గౌడ్ అన్నారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, వికారాబాద్ కేంద్రం ప్రతినిధి మధుఅక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సద్భావన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పేరు, ప్రతిష్ఠల కోసం పాకులాడుతూ అనైతిక మార్గాల వెంట పరుగులు తీస్తే చివరికి దుర్భర జీవితాన్నే గడపాల్సి వస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తి ఇతరుల కష్టాలు తనవిగా భావించాలని, తన సుఖాలను ఇతరులవిగా భావించి ఆత్మ బంధాన్ని పెంచుకోవాలన్నారు. సద్భావన ర్యాలీ ఓం శాంతి భవనం నుంచి ప్రారంభమై కొత్తగడికి చేరుకుంది. అక్కడి నుంచి పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో వికారాబాద్ వ్యవసాయ విపణి అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, సభ్యుడు గోపాల్, మాజీ సర్పంచి అంజనేయులు, తహసీల్దార్ చిన్నఅప్పలనాయుడు, ఎంపీడీఓ సత్తయ్య, ప్రముఖ వ్యాపారవేత్త తస్వర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో సమస్యలపై పోరాటం

ఐకాస జిల్లా అధ్యక్షుడు నర్సింహులు

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: ప్రజాక్షేత్రంలో సమస్యలపై పోరాటం చేస్తామని ఐకాస జిల్లా అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. ఆదివారం స్థానిక అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో.. రాష్ట్రంలోని అనేక అంశాలపై ప్రొఫెసర్ కోదండరామ్ చర్చించారన్నారు. రాష్ట్ర ఏర్పాటై మూడు సంవత్సరాలు అవుతున్నా నేటికీ ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయకపోవడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ ప్రకటనలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రం అనంతగిరిలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని, వికారాబాద్‌లో అన్ని పోటీ పరీక్షలకు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రను సెప్టెంబరు 9, 10 తేదీల్లో అదిలాబాద్‌లో ఐకాస ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధారూర్ మండల ఐకాస కన్వీనర్ సంజీవర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నర్సిములు

భవనం లేక.. నిలిచిన వృత్తి శిక్షణ

(మొదటిపేజీ తరువాయి) యంత్ర పరికరాలు, సామగ్రి కొనుగోలుకు రూ.3కోట్ల నిధులుసైతం మంజూరు చేసింది. ఇవన్నీచేసి రెండేళ్లు గడిచినా ఇప్పటీవరకు భవన నిర్మాణ పనులు ప్రారంభానికి నోచలేదు. తాత్కాలికంగా భవనాన్ని సమకూర్చుకొని కేంద్రాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు వృత్తి విద్య పాఠాలు ప్రారంభించేందుకు అడుగులు పడలేదు. భవనం లేకపోవడంతో వృత్తి విద్యను ప్రైవేటులో కొనాల్సిన పరిస్థితి కల్పించారు. ఒక్కో కోర్సుకు రూ.34వేల నుంచి రూ.65వేల వరకు రుసుం చెల్లించి ప్రైవేటులో వృత్తి విద్య నేర్చుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం ఏటా అందించే వేలాది రూపాయల ఉపకార వేతనాలు వదులుకునేలా నిర్లక్ష్యం వహించారు.

తాత్కాలిక భవనం సమకూర్చితే అక్టోబరులో..

సొంత భవనం నిర్మించేందుకు మూడేళ్లు పట్టనుండడంతో ఈలోగా విద్యార్థులకు వృత్తి విద్యను బోధించేందుకు తాత్కాలికంగా ప్రభుత్వ భవనాన్ని సమకూర్చితే మేలని వృత్తి శిక్షణ కేంద్రం అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే నిధులు మంజూరై రెండేళ్లు వృథా అయ్యిందని.. ఈ విద్యాసంవత్సరం ఇలా కాకముందే తాత్కాలిక భవనంలో అక్టోబరు నెలనుంచి బోధన ప్రారంభించేందుకు అధికారులు యోచిస్తున్నారు. అందుకు తాత్కాలికంగా పట్టణంలో అనువైన భవనాలను పరిశీలించగా, మున్సిపల్ అధికారులు ఇందిరానగర్‌లో సామాజిక భవనాన్ని కేటాయించారు. అది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడంతోపాటు విద్యార్థులకు అనువైన సౌకర్యాలు లేకపోవడంతో అధికారులు అక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు వెనకడుగు వేశారు. తాజాగా రెండురోజుల క్రితం పాత తాండూరులో అంబేడ్కర్ భవనాన్ని పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ భవనంలో తాత్కాలికంగా వృత్తి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించేందుకు సుముఖంగా ఉన్నారు. భవనం రైల్వే స్టేషన్‌కు దగ్గరగా ఉండడంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నారు. తరగతులకు సరిపడా గదులతోపాటు పరిసరాల్లో ఉద్యానం, మైదానం ఉండడంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అయితే ఆ భవనాన్ని వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు ఆమోదించి అనుమతించాల్సి ఉంది. మున్సిపల్ అధికారులు త్వరగా భవనాన్ని అప్పగిస్తే నెలరోజుల్లోగా యంత్ర పరికరాలు తరలించడం, చిన్నచిన్న మరమ్మతులు వంటివి చేయించేందుకు వీలుంటుందని, అక్టోబర్‌లో ప్రవేశాలు మొదలుపెట్టేందుకు అవకాశాలుంటాయని వృత్తి శిక్షణ కేంద్రం అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తాత్కాలిక భవనాన్ని అప్పగించేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు. అంబేడ్కర్ భవనం ఇచ్చేందుకు కుదరని పక్షంలో పట్టణంలో మరో అనువైన ప్రభుత్వ భవనాన్ని కేటాయించినా సరిపోతుందని అధికారులు వెల్లడించారు.

తొలిసారి ప్రారంభించే కేంద్రంలో కోర్సులు, సీట్ల సంఖ్య వివరాలు..	
కోర్సు	సీట్లు
ఎలక్ట్రీషియన్	84
ఫిట్టర్	84
వెల్డర్	21
డీజిల్ మెకానిక్	21

పరిష్కారమైన స్థల వివాదం..

నెలరోజుల క్రితం వృత్తి శిక్షణ కేంద్రానికి సొంత భవనం నిర్మించేందుకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం అడిగితే రెవెన్యూ అధికారులు తాండూరు మండలం జిన్‌గుర్తి గేటు వద్ద సర్వే సంఖ్య 206లో 2ఎకరాలను కేటాయించారు. అక్కడ వృత్తి శిక్షణ కేంద్రం అధికారులు హద్దురాళ్లు పాతించే క్రమంలో కొందరు స్థానికులు అడ్డుకున్నారు. దీంతో శిక్షణ కేంద్రం అధికారులు మళ్లీ జిల్లా పాలనాధికారి దివ్యదేవరాజన్, తాండూరు ఉపపాలనాధికారి సందీప్‌కుమార్‌లను ఆశ్రయించారు. దీంతో ఉపపాలనాధికారి స్థానికులను పిలిపించి చర్చించారు. స్థానికులకు మరోచోట స్థల కేటాయింపులు జరుపుతామనడంతో అంగీకరించారు. దీంతో వృత్తి శిక్షణ కేంద్రానికి కొలతలు చేసి కేటాయించిన స్థలం యథావిధిగా స్వాధీనం చేసుకునేందుకు సూచించారు. అట్టి స్థలంలో భవన నిర్మాణ పనులు ప్రారంభింపజేసేందుకు వృత్తి శిక్షణ కేంద్రం అధికారులు ఇటీవల ప్రయత్నాలు ప్రారంభించారు. అయినప్పటికీ టెండర్లు పిలిచి భవన నిర్మాణం పూర్తయ్యేందుకు సంవత్సరాలు పట్టనుండడంతో ఈలోగా విద్యార్థులు నష్టపోకుండా తాత్కాలిక భవనంలో వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

వసతి సమకూరితే కేంద్రాన్ని ప్రారంభిస్తాం

- హమీద్, ప్రిన్సిపల్, వృత్తి విద్య కేంద్రం

తాండూరు మండలానికి మంజూరైన కేంద్రాన్ని ప్రారంభించేందుకు భవనం సమకూరలేదు. సొంత భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు ఇచ్చింది. విద్యార్థుల బోధన సామగ్రి కొనుగోలుకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయి. భవనం నిర్మించేందుకు స్థలాన్ని కోరితే ఈ మధ్యే కేటాయింపుల ప్రక్రియ పూర్తైంది. అక్కడ భవనం నిర్మించేందుకు సమయం పడుతుంది. ఈలోగా విద్యార్థులకు వృత్తి విద్య తరగతులను ప్రారంభించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తాత్కాలికంగా ప్రభుత్వ భవనాన్ని సమకూర్చాలి. భవనాన్ని సమకూర్చితే వెంటనే విద్యార్థుల ప్రవేశాలు ప్రారంభించి అక్టోబరులో బోధన ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం.

'రథం'.. ప్రగతి పథం!


కోకట్‌లో పైపులు వేయడానికి నదిని చదును చేస్తున్న యంత్రం

(మొదటిపేజీ తరువాయి) సంబంధించిన పనులు జరుగుతున్నాయి. మోమిన్‌పేట, వికారాబాద్ పట్టణం, కొంపల్లి గ్రామాల్లో మాత్రం పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. నిర్మాణం చేపట్టే ట్యాంకుల సామర్థ్యం 40 కిలో లీటర్ల నుంచి 100 కిలో లీటర్లతో ఉండేలా డిజైన్‌ను రూపొందించారు. ● పరిగి నియోజకవర్గంలో 11 ట్యాంకుల్లో 9 ట్యాంకులు ఆశించిన ఎత్తు వరకు వచ్చాయి. రెండు ట్యాంకుల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇక కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లో కలిపి 40 కె.ఎల్ లీటర్ల నుంచి 150 కె.ఎల్ లీటర్ల నుంచి 150 కె.ఎల్ లీటర్ల ట్యాంకుల నిర్మాణాల్లో నాలుగు ట్యాంకుల నిర్మాణాలు పూర్తి దశకు చేరుకుంటున్నాయి. మిగిలిన ఏడు ట్యాంకుల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

రెండు చోట్ల నీటి శుద్ధి కేంద్రాలు

తాండూరు, వికారాబాద్. పరిగి నియోజకవర్గాలకు శుద్ధిచేసిన నీటిని సరఫరా చేసేందుకు పరిగి నియోజకవర్గంలోని రాఘవాపూర్ గ్రామం వద్ద ఫిల్టర్‌బెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇక్కడ శుద్ధి అయిన నీరు పైపుల ద్వారా నిర్ణీత నియోజకవర్గ గ్రామాలకు సరఫరా చేస్తారు. కొడంగల్ నియోజకవర్గ గ్రామాలకు సంబంధించి మాత్రం కొడంగల్‌లోనే ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

వీధుల్లో నెమ్మదిగా

మిషన్ భగీరథ ద్వారా గ్రామాల శివారులో ఉన్న ట్యాంకులకు నేరుగా నీటిని సరఫరా చేసే పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ గ్రామాలు, పట్టణాల్లోని వీధుల్లో మాత్రం ఇంటింటికి నీటిని సరఫరా చేసే పైపులైన్ల ఏర్పాటు నెమ్మదిగా సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా రూ.300 కోట్ల వరకు పైపులైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే అక్కడక్కడా గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ పైపులైన్ల విస్తరణ పనులు మాత్రం ఇంకా ఊపందుకోలేదు. ఈ నేపథ్యంలో డిసెంబరు నెలాఖరు నాటికి పైపులైన్ల విస్తరణ పూర్తి కాకపోతే గ్రామాల్లో కొన్ని గృహాలకు నీరందితే మరి కొన్నింటికి నీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో నిర్ణీత సమయానికి ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందా లేదా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది.

నిర్ణీత సమయానికే సరఫరా : నరేందర్, నాగేశ్వరరావు,వికారాబాద్, పరిగి మిషన్‌భగీరథ డీఈఈలు

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం వరకు పూర్తి చేసి నీటిని సరఫరా చేస్తాం. మా పరిధిలోని పనులన్నీ వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రామాలు, పట్టణాల్లోని గృహాలకు నీటిని సరఫరా చేయడానికి పైపులు ఉన్నాయి.

అనుకున్న సమయానికే పూర్తి చేస్తాం : శ్రీనివాస్, డీఈఈ, తాండూరు

ప్రభుత్వం విధించిన లక్ష్యం మేరకు గ్రామాల్లోని అన్ని గృహాలకు మిషన్‌భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. తాండూరు నియోజకవర్గంలో రూ.100 కోట్లతో పనులు చేపడుతున్నాం. కొత్తగా ట్యాంకుల నిర్మాణం, పైపుల విస్తరణ చేపడతాం. ప్రస్తుతం ట్యాంకు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. పైపుల విస్తరణ పనులు చేపట్టాల్సి ఉంది.

కుదిరేనా సమన్వయం!

(మొదటిపేజీ తరువాయి) పద్ధతిలోనే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు విపణిలో ప్రత్యేకంగా విగణితలను ఏర్పాటు చేసింది. శిక్షణ పొందిన సిబ్బందిని నియమించారు. ఇదే సమయంలో ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ఎలా కొనుగోలు చేయాలనే విషయంలో ట్రేడర్లు, కొనుగోలుదార్లకు అవగాహన శిబిరాలను కూడా నిర్వహించింది. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లలో సిండికేట్ దందాకు చరమ గీతం పలికితే వ్యాపారుల మధ్య పోటీ పెరిగి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర దక్కుతుందనేది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో భాగంగా గ్రామాల నుంచి రైతులు విపణికి విక్రయానికి తరలించిన ఉత్పత్తుల వివరాలను సిబ్బంది ద్వారా ప్రవేశాలు(గేట్ ఎంట్రీ) నిర్వహిస్తారు. రైతు పేరు, గ్రామం, విక్రయానికి తెచ్చిన సరకు, వాహనం నంబరు, సెల్‌ఫోన్ నంబరు, కమీషన్ ఏజెంట్ పేరు వంటి తదితర వివరాలను నేరుగా రైతే విపణి కార్యాలయానికి వెళ్లి నమోదు చేయించాలి. అయితే చాలా మంది రైతులు నిరక్షరాస్యులు కావడంతో వివరాల నమోదు వారికి వారుగా చేయించడం కష్టమౌతోంది. దీంతో రైతులు నేరుగా ఉత్పత్తులను కమీషన్ ఏజెంట్ల వద్దకు తీసికెళ్లి వారి ద్వారానే వివరాలను నమోదు చేయిస్తున్నారు. నామ్ విధానంలో ద్వారా ప్రవేశాలు జరిగేందుకు ఉన్నతాధికారులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సమయాన్ని నిర్ణయించారు. 12 గంటల నుంచి 2 గంటల వరకు బిడ్డింగ్‌కు సమయాన్ని కేటాయించారు. బిడ్డింగ్‌లో ఎక్కువ ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసిన వ్యాపారులు 2.15 గంటల నుంచి తూకాలు నిర్వహించి ఆర్డరున్న ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. అయితే...నామ్‌లో కేటాయించిన మేరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రైతులు గ్రామాల నుంచి వాహనాలు సమకూరక సరకులతో విపణికి చేరుకోవడంలో ఆలస్యం చేస్తున్నారు.

★ అప్పటికే నిర్ణీత ద్వార ప్రవేశాల సమయం ముగియడంతో తెచ్చిన ఉత్పత్తులను విక్రయించే అవకాశం లేకుండా పోతోంది. వందల మంది రైతులకు బదులు కేవలం పది నుంచి ఇరవై మంది రైతుల ఉత్పత్తుల విక్రయాలు మాత్రమే జరుగుతున్నాయి. మిగిలిన రైతుల ఉత్పత్తుల విక్రయాలు జరిగే అవకాశం లేక ఆరోజు నిరాశగా ఇంటికి వెళ్లి మరుసటి రోజు విపణికి రావాల్సి వస్తోంది. అయితే కొందరు కమీషన్ ఏజంట్లు సమయాన్ని పెంచాల్సిందే నంటూ సిబ్బందితో కరకుగా మాట్లాడుతున్నారు. దీంతో నొచ్చుకుంటున్న సిబ్బంది ఉన్నతాధికారులు నిర్ణయించిన సమయాలను కాదని తాము కొత్తగా సమయం పెంచలేమని చెబుతున్నారు. ఇటీవల విపణి సిబ్బంది, కమీషన్ ఏజెంట్లకు మధ్యన సమయాల పెంపు విషయంలో వాగ్వాదం జరిగింది. వ్యవహారం విపణి ఛైర్మన్ వరకు వెళ్లింది. 12గంటలకు జరగాల్సిన లాట్ నంబర్ల కేటాయింపు 1.15 గంటలకు జరిగింది. తర్వాత బిడ్డింగ్, ఉత్పత్తుల తూకాలు జరిగాక రైతులకు డబ్బు చెల్లింపు జరిగే సరికి ఆలస్యమయింది. ప్రస్తుతం ద్వార ప్రవేశాలు, బిడ్డింగ్ సమయాన్ని పెంచాలని కమీషన్ ఏజెంట్లు కోరుతున్నారు.

రూ.280 కోట్లకు పైగానే ఉత్పత్తుల విక్రయాలు

తాండూరు వ్యవసాయ విపణిలో వానాకాలం, యాసంగి సీజన్‌లో కలిపి ఏటా రూ.280 కోట్లకు పైగానే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు జరుగుతాయి. వానాకాలంలో సాగు చేసిన పెసలు, మినుములు, పత్తి, మొక్కజొన్న, సోయాబిన్, కందులు, పత్తి, ధాన్యం ఎక్కువగా విక్రయమవుతాయి. యాసంగి సీజన్‌లో వేరుసెనగ కాయలు, ధాన్యం విక్రయాలు జరుగుతాయి. ఉత్పత్తుల విక్రయాల ద్వారా విపణికి ప్రతి రూ. 100కు 1శాతం చొప్పున రూ.2.80 కోట్ల ఆదాయం సమకూరుతుంది.

ప్రస్తుతం వ్యాపారులు కోరుతున్న సమయాలు

- **ద్వార ప్రవేశాలు:** ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు
- **బిడ్డింగ్:** మధ్యాహ్నం 1గంట నుంచి 2.30 గంటల వరకు
- **తూకాలు:** మధ్యాహ్నం 2.45 గంటల నుంచి

వికారాబాద్‌లో అంతా సానుకూలం

వికారాబాద్ వ్యవసాయ విపణి నామ్ పరిధిలోనే ఉంది. అయితే ఇక్కడ రోజూ వారీగా వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు జరగవు. కేవలం వారంలో ఒకరోజు మాత్రమే ఉత్పత్తుల విక్రయాలు జరుగుతాయి. కాబట్టి పరిస్థితులను బట్టి వ్యాపారులు,సిబ్బంది వ్యవహరిస్తుండడంతో సమస్య ఉత్పన్నం కావడం లేదు.

● తాండూరు వ్యవసాయ విపణిలో నామ్ సమయాల విషయంలో విపణి కార్యదర్శితో సోమవారం సమావేశం కానున్నట్లు తాండూరు దిగ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. తాము ప్రస్తుతం ఉన్న సమయాలను పొడిగించాలని కోరతాం. పొడించే సమయాల వివరాలను విపణి సిబ్బందికి వివరిస్తే వారికి మాకు వాదోపవాదాలు జరగవని చెప్పారు.

దారులకు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి) ఉన్న తాండూరు పట్టణం నుంచి జిల్లా కేంద్రం వికారాబాద్‌కు అనుసంధానమయ్యే రోడ్లను ప్రభుత్వం భారీగా విస్తరిస్తోంది. తాండూరు నుంచి కందనెల్లి మీదుగా వికారాబాద్ వరకు ఇప్పటికే రూ.51 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. పెద్దేముల్ నుంచి మొరంగపల్లి, బంట్వారం నుంచి నాగసమందర్, ధారూర్ వరకు జిల్లా కేంద్రం వికారాబాద్ రోడ్డుకు అనుసంధానమయ్యే రోడ్ల నిర్మాణాన్ని రూ.40 కోట్లకు పైగా వ్యయం చేసి చేపడుతున్నారు. తాజాగా తాండూరు నుంచి యాలాల మండలం కోకట్ గ్రామం మీదుగా నాగసమందర్ గేటు వరకు రూ.10 కోట్ల వ్యయంతో 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నారు. తాండూరు-నాగసమందర్ గేటు వరకు ఉన్న సింగిల్ రోడ్డు కారణంగా వచ్చి పోయే వాహనాలకు తరచూ అవాంతరాలు ఎదురవుతున్నాయి. రోడ్డు మధ్యలో 18 చోట్ల ఉన్న కల్వర్టులు శిథిలమవడంతో ఎగువన చిన్న పాటి వర్షం కురిసినా వరద నీరంతా రోడ్డుపైకే వస్తుంది. దీంతో వరద ప్రవాహం వల్ల కల్వర్టులు కోసుకు పోతున్నాయి. రోడ్డు గుంతల మయంగా మారుతుంది. ఇదే సమయంలో వాహనాలు వెళితే బోల్తాకొట్టే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చోదకులు కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం తగ్గే వరకు వేచిచూడక తప్పని పరిస్థితి. అప్పటి వరకు వాహనాలను కల్వర్టులకు రెండు వైపులా ఆపివేయాల్సి రావడంతో అత్యవసరంగా ఆస్పత్రులు, ఇతర పనులకు వెళ్లాల్సిన వారికి తిప్పలు తప్పడం లేదు. విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం తాండూరు-నాగసమందర్ గేట్ వరకు పది కిలో మీటర్ల రోడ్డు నిర్మాణంతో పాటు కల్వర్టుల నిర్మాణానికి రూ.10 కోట్లను మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి.

చిలుక వాగు వద్ద వంతెన నిర్మాణం : రోడ్డు మార్గంలో ప్రధాన సమస్యగా ఉన్న చిలుక వాగుపై వంతెన నిర్మాణం చేపట్టడానికి ఇంజినీర్లు నిర్ణయించారు. ఎగువ నుంచి వచ్చే వరద నీరు ఉద్ధృతంగా ఉండడంతో నీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. సమీపంలోని నాపరాళ్ల పాలిష్ యూనిట్లు, దుకాణాల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో యూనిట్లు పనిచేయక పోవడంతో కార్మికులకు ఉపాధి లేకుండా పోతుంది. దుకాణాలను తెరిచే పరిస్థితి లేకపోవడంతో యజమానుల రోజూవారి సంపాదనకు గండి పడుతోంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులు వేగంగా వెళ్లే సమయంలో మరమ్మతుకు గురవుతున్నాయి. దీంతో వంతెన నిర్మించాలని నిర్ణయించారు. ఇక రోడ్డు పొడవునా మిగిలిన ప్రదేశాల్లో 17 చోట్ల పైపులను ఏర్పాటు చేసి ఆధునిక పద్ధతిలో కల్వర్టుల నిర్మాణం చేయనున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించి కొన్నిచోట్ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి.

ఏడాదిలోగా పనులు పూర్తి : రాజారామ్, సహాయ ఇంజినీరు, రోడ్లుఢభవనాల శాఖ, తాండూరు

తాండూరు-నాగసమందర్ గేట్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ, కల్వర్టుల నిర్మాణం పనులు ఏడాది కాలంలో పూర్తి చేస్తాం. వచ్చేవర్షాకాలం నాటికి రోడ్డుపై రాకపోకలు నిర్వహించేలా కార్యాచరణ చేపట్టాం. ప్రస్తుతం గతుకుల మయంగా ఉన్న రోడ్డు భవిష్యత్తులో సౌకర్యవంతంగా రాకపోకలు నిర్వహించేదిగా మారుతుంది.

వర్షాభావంపై విజయం



బావినీటితో సాగవుతున్న వరి

సాగు, తాగు నీటి కష్టాలు తీరాలంటే ఉన్న నీటి వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలి. చుక్క చుక్క నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలి. అందుకు సేద్యపు కుంటలే ప్రధానమని ధారూర్ మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామ రైతులు నిరూపించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని నీటి నిల్వల రక్షణకు ఇక్కడి అన్నదాతలు నడుం బిగించారు. ఇంకుడు గుంతలు, సేద్యపు కుంటలు తవ్వించారు. దీంతో వర్షాలు కరిసినప్పుడు నీరు వాటిలో నిలిచి భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. సాగు నల్లేరుమీద నడకలా సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామ రైతులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

- సేద్యపు కుంటతో తీరిన నీటి చింత
- పూడిక తీతతో బావులకు పునరుజ్జీవం
- మున్నూరు సోమారం రైతుల విజయం



న్యూస్‌టుడే, ధారూర్

మున్నూరు సోమారం రైతులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని గత రెండు సంవత్సరాలుగా మండలంలోనే అత్యధిక సేద్యపు కుంటలు తవ్వుకున్నారు. ప్రతి శ్రమ శక్తి సంఘం తప్పకుండా కనీసం ఒక సేద్యపు కుంటను తవ్వాలని నిబంధన పెట్టుకొని అమలుచేశారు. మొత్తం 49 శ్రమ శక్తి సంఘాలు కలిసి 53 సేద్యపు కుంటలు, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు తవ్వుకున్నారు. పొలాల చుట్టూ పాటు కాలువలు తీశారు. ఇటీవల కురిసిన ప్రతి నీటి చుక్కను వాటిలో మళ్లించారు. సేద్యపు కుంటలతో పాటు పాడుబడిన బావులలో పూడిక తీయడం, నూతనంగా బావులు తవ్వుకోవడం వంటి పనులూ చేపట్టారు. ఫలితంగా పెరిగిన భూగర్భ జలాలతో వ్యవసాయం చేస్తూ మంచి దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు.

గతంలో ఎంతో కష్టం..: రెండేళ్ల క్రితం గ్రామంలో పంటలు పండించాలంటే ఎంతో ఆందోళన చెందాల్సి వచ్చేది. సరిపడ నీరు లేక పొలాలు ఎండుముఖం పట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కనీసం పెట్టుబడులు వస్తాయో రావోని ఎంతో నిరాశకు గురయ్యేవారు. ఈ ఏడాది కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోయినా పంటలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఎక్కువగా పత్తి పంటలు సాగుచేయడంతో పురుగు మందుల పిచికారీ కోసం సైతం సేద్యపు కుంటల్లోని నీటిని వినియోగిస్తున్నామని, మూగజీవాల దాహార్తి సైతం తీరుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామం ఇలాగే ముందుకు వస్తే వర్షాభావాన్ని సమర్థంగా అధిగమించవచ్చని చెబుతున్నారు.

సమృద్ధిగా నీరు ఉంది: అనంతయ్య, రైతు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకొని పొలంలో బావిని తవ్వుకుంటే ఖరీఫ్, రబీలో సాగు నీటికి తిప్పలు ఉండవని అధికారులు చెప్పారు. దీంతో ఉపాధి కూలీలతో బావి తవ్వించా. ఇందులో ఆరు మీటర్ల సమృద్ధిగా నీరు వచ్చింది. నాకున్న 5 ఎకరాల్లో కొంత భాగంలో పసుపు, కూరగాయలు, ఎకరం పొలంలో వరి సాగు చేశా. ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. మూడో పంటకు సాగు అందుతుంది.

పూడిక తీయించా

– సాయన్న, రైతు



ఉపాధి హామీ పనులలో భాగంగా పాడుబడిన బావిలో పూడిక తీయించా. దీంతో సమృద్ధిగా నీరొచ్చింది. రెండు ఎకరాల్లో వరి, ఎకరంలో పసుపు సాగు చేశా. ప్రస్తుతం అనుకున్న స్థాయిలో వర్షాలు లేక పోయిన భూగర్భ జలాలు తగ్గలేదు. ప్రస్తుతం పంటలు ఏపుగా పెరుగుతున్నాయి.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకున్నారు

– కన్నెబిచ్చన్న, సర్పంచి, మున్నూరు సోమారం



గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని నీటి నిలువలు పెంచుకోవడానికి రైతులు ముందుకొచ్చారు. పొలం దగ్గర సేద్యపు కుంటలు, ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని సూచించాం. దీనికి రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. శౌచాలయాలు సైతం నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఉపాధి హామీ పనులను మరింత వినియోగించుకొని గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు కృషి చేస్తాం.

- కార్మికుల వివరాల నమోదుకు ఆదేశం
- తాండూరులో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుపై సుముఖత
- రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడమే తరువాయి

అమాత్యుని హామీ.. ఆరోగ్యానికి ధీమా

దశాబ్దాలుగా వేలాది మంది కార్మికుల నిరీక్షణ ఫలించనుంది. రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించిన ఆదాయాన్ని వైద్యానికి ఖర్చు చేయాల్సిన దుస్థితి తప్పనుంది. జిల్లాలో అత్యధికంగా కార్మికులున్న తాండూరు ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకు కేంద్ర మంత్రి బండారుదత్తాత్రేయ సుముఖత వ్యక్తం చేశారు. కార్మికుల నమోదు.. భూ కేటాయింపులు పూర్తిచేస్తే వచ్చే నెలలోనే ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. కేంద్ర మంత్రి హామీతో కార్మికుల కల నెరవేరేందుకు మార్గం సుగమమైంది.

న్యూస్‌టుడే, తాండూరుగ్రామీణ

జిల్లా..రాష్ట్ర స్థాయిలో వ్యాపార కేంద్రంగా పేరుగాంచిన తాండూరు ప్రాంతంలో అయిదు సిమెంటు కర్మాగారాలు కొనసాగుతున్నాయి. కరణ్‌కోటలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని 1986లో నెలకొల్పారు. మల్కాపూర్‌లో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన ఇండియా సిమెంట్స్ కర్మాగారం కొనసాగుతోంది. ఏడు సంవత్సరాలుగా బెల్కటూరులో పెన్నా సిమెంట్స్ కర్మాగారం పనిచేస్తోంది. తర్వాత ఓగీపూర్ సరిహద్దు కర్ణాటక రాష్ట్ర భూభాగంలో వికాట్‌సాగర్ కలుబుర్గి సిమెంటు కర్మాగారం, రెండు సంవత్సరాల క్రితం సంగెంకలాన్ శివారులో చెట్టినాడు సిమెంటు కర్మాగారాలు ప్రారంభమయ్యాయి. వీటిలో పొరుగు జిల్లాలు, రాష్ట్రాలతో పాటు తాండూరు నియోజకవర్గం తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాలకు చెందిన కార్మికులు 4వేల మందికిపైగా పని చేస్తున్నారు. వీరిలో చాలావరకు కార్మికులంతా ఒప్పంద పద్ధతుల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా ఈఎస్ఐ వైద్యసేవల నిమిత్తం నెలనెలా వేతనాల్లో కొంతమేర చెల్లిస్తున్నారు. అయినప్పటికీ ఈఎస్ఐ సేవలు అందుబాటులో లేకపోవడంతో వారు చెల్లించిన సొమ్ము నిరుపయోగంగా మారుతోంది. ఏదైనా ఆనారోగ్యం కలిగితే డబ్బులు వెచ్చించి ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేసుకోవాల్సి వస్తోంది. ఈఎస్ఐ ఆస్పత్రి లేనికారణంగా కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొంది. వైద్యం పొందే సమయంలో కర్మాగారాల నుంచి పొందే వేతనాలు సైతం కోల్పోవాల్సి వస్తోంది.



నాపరాయి తవ్వకాల కోసం ఇలా..

ప్రమాదకర పరిస్థితుల్లో పని..

తాండూరు మండలం ఓగీపూర్, కరణ్‌కోట, మల్కాపూర్, సిరిగిరిపేట, కోటబాస్పల్లి, బషీరాబాద్ మండలం ఎక్మాయి, కొర్విచెడ్ గ్రామాల పరిధిలో వందల ఎకరాల్లో నాపరాయి నిక్షేపాలు ఉన్నాయి. నిక్షేపాలను వెలికితీసేందుకు నియోజకవర్గంలో 400లకుపైగా గనులు నిర్వహిస్తున్నారు. వీటిలో పదివేల వరకు కార్మికులు కుటుంబాలతో కలిసి స్థానికంగా నివాసముంటున్నారు. బతుకుదెరువు కోసం పొరుగు రాష్ట్రాలు, ఇతర జిల్లాల నుంచి వచ్చి రాత్రిపగలు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా వెలికితీసిన నాపరాళ్లను నిత్యం 150కి పైగా లారీల్లో తాండూరు మండలం గౌతాపూర్, అల్లాపూర్, చెంగోల్, మల్కాపూర్, కరణ్‌కోట, సిరిగిరిపేట, అంతారం, చెంగెష్‌పూర్, కోనాపూర్, గోపన్‌పల్లి, యాలాల మండలం కోకట్ గ్రామాలతోపాటు పట్టణ శివారులోని వెయ్యి వరకు నాపరాయి పరిశ్రమలకు తరలిస్తారు. పరిశ్రమల్లోనూ పదివేలకుపైగా కార్మికులు నివాసముంటూ గనుల నుంచి తరలించిన నాపరాళ్లను నునుపు చేసే కార్యకలాపాలతో ఉపాధి పొందుతున్నారు. గనులు, పరిశ్రమల్లో కలిపి 20వేలకుపైగా కార్మికులు కొనసాగుతున్నారు. వీరంతా నిత్యం ప్రమాదకర పరిస్థితు విధులు నిర్వహిస్తూ ఉంటారు. అనుకోకుండా గాయాలైనపుడు, అనారోగ్యానికి గురైనపుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కేంద్రం మంత్రి సంసిద్ధత



కేంద్ర కార్మిక ఉపాధిశాఖ మంత్రి బండారుదత్తాత్రేయ

వేల సంఖ్యలో కార్మికులకు ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు గతంలో పలుమార్లు మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఏఐటీయూసీ, సీపీఐ, బీఎంఎస్ వంటి కార్మిక సంఘాల నాయకులకు కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి బండారుదత్తాత్రేయను హైదరాబాద్, దిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల అధ్వర్యంలో అనేకసార్లు వినతిపత్రాలను సమర్పించారు. తాజాగా తాండూరు మండలం జిన్‌గుర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి స్వయంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంపై ప్రకటన చేశారు. గత కొంతకాలం నుంచి ఇక్కడి కార్మిక వర్గాల డిమాండ్‌ను నెరవేర్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ముప్పైవేల మంది కార్మికులు ఉంటే 100పడకలు, పదివేల కార్మికులు ఉంటే ముప్పై పడకలతో ఆస్పత్రి నిర్మించేందుకు ఆస్కారముందన్నారు. అవసరమైతే సెప్టెంబరు నెలలో మరోసారి తాండూరు వచ్చి రూ.100కోట్ల నిధులతో ఆస్పత్రి భవన నిర్మాణానికి ఏకంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించేందుకుసైతం తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

సర్వే ప్రారంభించాలి..



జిన్‌గుర్తిలో జిల్లా పాలనాధికారి దివ్య, పక్కన ఉపపాలనాధికారి సందీప్‌కుమార్

ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేసేందుకు తొలుత సిమెంటు కర్మాగారాలు, నాపరాయి పరిశ్రమలు, గనుల్లో కార్మికులు, వారి కుటుంబసభ్యుల వివరాలతో సర్వే చేయాల్సి ఉంది. ఆ తర్వాత కార్మికులందర్ని రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ప్రభుత్వం తరపున జిల్లా పాలనాధికారి ఈఎస్ఐ ఆస్పత్రి భవనానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే ఆస్పత్రి నిర్మించేందుకు వీలవుతుంది. ఇదే విషయాన్ని శనివారం కేంద్ర మంత్రి స్పష్టం చేసి, కార్మికుల వివరాలు సేకరించాలని జిల్లా పాలనాధికారి దివ్యదేవరాజన్‌ను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మించేందుకు తాండూరు మండలం గౌతాపూర్, జిన్‌గుర్తి గేటు వద్ద పదుల ఎకరాల్లో ప్రభుత్వ భూములు అనుకూలంగా ఉన్నాయి. ఇక్కడ ఆస్పత్రి నిర్మాణంతో నాపరాయి గనులు, కర్మాగారాల కార్మికులకు సౌకర్యంగా మారనుంది. వేలసంఖ్యలో కార్మికుల వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు తొలగనున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ఆరేళ్ల తర్ఫీదు.. అబ్బురపరిచే నృత్యం

- కూచిపూడి ప్రదర్శనలో సత్తా చాటుతున్న మానస్వి
- భారత్ వరల్డ్ రికార్డులో స్థానం





భారత్ వరల్డ్ రికార్డు గుర్తింపు పత్రాలు తీసుకుంటూ..

న్యూస్‌టుడే, తాండూరుగ్రామీణ

కూచిపుడి పదకొండు సంవత్సరాల బాలిక అసమాన ప్రతిభ చాటుతోంది. బుడిబుడి అడుగుల వయసుల్లోనే శిక్షణ ప్రారంభించి ఆరేళ్లలో ఏకంగా భారత వరల్డ్ రికార్డులో చోటు సాధించింది. ఆమె నృత్యానికి ముగ్ధులైన తమిళనాడు మాజీ గవర్నర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ప్రశంసలు కురిపించారు. జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. చిన్నవయస్సులో కూచిపూడి నృత్యంలో సత్తా చాటుతున్న మానస్వి సాధించిన విజయాలపై 'న్యూస్‌టుడే' కథనం..

తాండూరు మండలం కరణ్‌కోటలోని సీసీఐ టౌన్‌షిప్‌కు చెందిన సి.ఉమాశంకర్, అరుంధతి దంపతుల కూతురైన మానస్వి స్థానిక డీఏవీ పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. కళలపై ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు తమ కుమార్తెకు కూచిపుడి నృత్యాన్ని నేర్పించాలన్న తపనతో ఐదు సంవత్సరాల వయస్సులోనే పట్టణంలోని నటరాజ నృత్య శిక్షణ కేంద్రంలో చేర్పించారు. తల్లిదండ్రుల ఉత్సాహాన్ని గుర్తించిన నృత్య శిక్షకురాలు వాణి ప్రత్యే శ్రద్ధవహించి మానస్వికి తర్ఫీదు ప్రారంభించారు. తండ్రి సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)లో జేఈగా విధులు నిర్వహిస్తూ తీరిక లేకుండా ఉన్నప్పటికీ పట్టుదలతో పదిహేను కిలోమీటర్లు ప్రయాణించి పట్టణంలోని నృత్యశిక్షణ కేంద్రానికి ఆరు సంవత్సరాలుగా తీసుకెళ్తున్నారు. తండ్రి ఉద్యోగరీత్యా రాలేని సమయంలో తల్లి అరుంధతి శిక్షణకు తీసుకెళ్తున్నారు. క్రమం తప్పకుండా వారంలో మూడురోజులపాటు తల్లిదండ్రులు నృత్య శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లడంతో ఆరుసంవత్సరాల్లోనే కూచిపూడి నృత్యంలో సత్తా చాటుతోంది.

తొలిపడాది నుంచే ప్రతిభ

శిక్షణ కేంద్రానికి వచ్చి ఏడాదికే అంటే.. ఆరు సంవత్సరాల వయస్సు నుంచే మానస్వి కూచిపూడి నృత్య ప్రదర్శనల్లో పాల్గొంటోంది. కొడంగల్ పట్టణంలో ఏటా నిర్వహించే శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఐదు సంవత్సరాలుగా వరుసగా ప్రదర్శనలు ఇస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటోంది. ప్రముఖులు, ఉత్సవాలు నిర్వహించే దేవాదాయశాఖ ప్రతినిధులు ఏటా ఆమెను ఘనంగా సన్మానిస్తూ జ్ఞాపికలు అందజేస్తున్నారు.

రికార్డు సొంతం

71వ స్వాతంత్ర్య వేడుకల్ని పురస్కరించుకొని భారత్ వరల్డ్ రికార్డు పురస్కారాలకు ఈనెల 19న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని పన్నెండు పాఠశాలలకు చెందిన నృత్యకారులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన బృందంలో మానస్వికి అవకాశం దక్కింది. దీంతో 71నిమిషాలపాటు మానస్వి బృందం నిరంతరాయంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. ఏకధాటిగా నిర్వహించిన ఈ ప్రదర్శనతో అందర్నీ అబ్బురపరిచారు. ప్రదర్శనలను తిలకించేందుకు వచ్చిన తమిళనాడు మాజీ గవర్నర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ప్రశంసించారు. భారత్ వరల్డ్ రికార్డులో స్థానం కల్పిస్తున్నట్లు ప్రకటించిన భారత్ వరల్డ్ రికార్డ్ ఇండియా సమన్వయకర్త బింగినరేంద్రగౌడ్ జ్ఞాపిక, గుర్తింపు పత్రాన్ని బహుకరించారు. కార్యక్రమానికి వచ్చిన భారత్ వరల్డ్ రికార్డ్ తెలంగాణ సమన్వయకర్త సాయిప్రియ, తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్ సెక్టార్ కౌన్సిల్ ఛాంబర్ కార్యదర్శి సాయివెంకట్ ఆమెను అభినందించారు.



మానస్వి సాధించిన బహుమతులు

ఢిల్లీ వెళ్లేంత వరకు శిక్షణ ఇప్పిస్తాం: ఉమాశంకర్, అరుంధతి, సీసీఐ టౌన్‌షిప్, కరణ్‌కోట.

దేశ రాజధాని దిల్లీలో ఏటా నిర్వహించే స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ తరపున నృత్య ప్రదర్శనకు ఎంపికయ్యే వరకు కూచిపుడిలో శిక్షణ ఇప్పిస్తాం. ఎంత కష్టమైనప్పటికి మా ఆశయం నెరవేరేంత వరకు కూతురికి నృత్య శిక్షణ కొనసాగిస్తాం. చదువులతోపాటు కనుమరుగవుతున్న కళల విద్యనుసైతం నేర్పించేందుకు ఆరు సంవత్సరాలుగా శిక్షణ ఇప్పిస్తున్నాం. మాకు లేని అవకాశాలను పిల్లలకు కల్పించి మా ఆశయాలను సాధించాలనుకుంటున్నాం. ఐదు సంవత్సరాల వయస్సులోనే పాఠశాలతో పాటు, నృత్య శిక్షణ కేంద్రంలో చేర్పించాం. శిక్షకురాలు వాణి ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తున్నారు. దీంతో భారత్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించగల్గింది.

ఆట పాటలతో అ ఆ.. ఇ ఈ..

మోమిన్‌పేటలో ఏర్పాటుకానున్న చిన్నారుల పాఠశాల ● I నుంచి 4 వరకు విద్యాబోధన చేసేందుకు నిర్ణయం

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో జిల్లాలోనే తొలిసారి చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పే 'ప్లేస్కూల్' ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మోమిన్‌పేటలో కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎస్సీ వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఉన్నతాధికారులు ఆ వసతి గృహాన్ని మూసివేశారు. దీంతో ఈ భవనం నిరుపయోగంగా ఉంది. ఇదే భవనాన్ని చిన్నారుల చదువులకు వినియోగంలోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల చదువులకు వేల రూపాయల రుసుంలు వసూతు చేస్తున్నాయి. అంతేకాకుండా కేజీల కొద్దీ పుస్తకాల భారం విద్యార్థులపై మోపుతున్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులపై భారం తగ్గించడం కోసం ప్రభుత్వం చిన్నారులకు ఆటపాలతో విద్య అందించాలని నిర్ణయించింది.



మూతపడిన ఎస్సీ వసతి గృహం

200 మందికి అవకాశం..

మూత పడిన మోమిన్‌పేట ఎస్సీ బాలుర వసతిగృహంలో ప్లేస్కూల్‌ను ప్రారంభించనున్నారు. ఈ భవనంలో మొత్తం 14 గదులు ఉన్నాయి. కార్యాలయం, సామగ్రి, వంట గదులు పోను 10 గదులు ఉంటాయి. ఒక్కో గదిలో 20 మంది చొప్పున 200 మంది విద్యార్థులకు ఇక్కడ ఆటపాలతో చదువు చెప్పనున్నారు. 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు ఇక్కడ విద్య నేర్పుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం పౌష్టికాహారాన్ని అందించనున్నారు. 4వ తరగతి పూర్తయిన తర్వాత ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలలో ఎలాంటి ప్రవేశ పరీక్షలు లేకుండా చేర్పించనున్నట్లు విద్యాశాఖ అధికారుల వెల్లడించారు. భవనానికి చిన్న చిన్న మరమ్మతులు చేయాల్సి ఉండటంతో కావాల్సిన నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు. దసరా పండగ తర్వాత ప్లేస్కూల్‌ను ప్రారంభించే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు.

పక్కనే ఉంటారు... పని పడతారు!



- ఆకతాయిలూ పారాహుషార్
- మండపాల పరిసరాల్లో 'షి' బృందాలు
- సాధారణ దుస్తుల్లో విధుల నిర్వహణ

ఈనాడు, హైదరాబాద్

రాజధానిలో గణేష్ ఉత్సవాలు భక్తులు... యువజన కేరింతల మధ్య జోరుగా మొదలయ్యాయి... కన్నుల పండువగా కొనసాగుతున్నాయి... ప్రజలు.. సందర్శకులు.. వీఐపీల సందర్శనలు... మండపాల పరిసరాల్లో భజనలు... సాంస్కృతిక కార్యక్రమాలు ఊపందుకున్నాయి... నగరంలో వందల సంఖ్యలో వెలసిన గణేష్ మండపాల భద్రతకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. దాదాపు అన్ని గణేష్ మండపాల దగ్గర సీసీ కెమెరాల నిఘా ఉండేలా పోలీస్ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేపట్టారు... పోలీస్ బందోబస్తుతోపాటు యువతులు.. మహిళలకు రక్షణగా వంద 'షి' బృందాలు విధులు నిర్వహిస్తున్నాయి. స్థానిక పోలీసులు 'షి' బృందం సభ్యులకు సహకరిస్తున్నారు. పదకొండురోజుల పాటు పనిచేసిన అనంతరం వీరు ఘాట్లలో నిమజ్జనం పూర్తయ్యేంత వరకూ యువతులు... మహిళలకు రక్షణగా ఉండనున్నారు. మండపాల దగ్గర గణేష్‌ను దర్శించుకుని పూజలు చేసేందుకు వస్తున్న వారిని కొందరు పోకిరీలు ఉద్దేశపూర్వకంగా అల్లరి చేసేందుకు, వేధించేందుకు ప్రయత్నాలు చేస్తారన్న అంచనాతో 'షి' బృంద సభ్యులు మండప పరిసర ప్రాంతాల్లో మఫ్టీలో ఉంటున్నారు. వీరిని అక్కడికక్కడే పట్టుకునేందుకు సూక్ష్మ కెమెరాలను వినియోగిస్తున్నారు.



గణేశ్ మండపం సమీపంలో షీ బృందం ప్రచారం

ఖైరతాబాద్ గణేశుని చుట్టూ...

నగరంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఖైరతాబాద్ గణనాథుడి పరిసర ప్రాంతాల్లో మూడు 'షి' బృందాలు పని చేస్తున్నాయి. యువతులు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా దూరం నుంచే పరిశీలిస్తూ అక్కడున్న పోలీసులకు, వలంటీర్లకు సూచనలిస్తున్నారు. ఒక మహిళా కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు ఖైరతాబాద్ రైల్వేగేట్ నుంచి గణేష్ విగ్రహం వరకూ, గణేష్ విగ్రహం నుంచి జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం వరకూ సాధారణ ప్రజలు గుర్తించకుండా ఎవరికీ అనుమానం రాకుండా ఈవ్‌టీజర్లు, పోకిరీలను గుర్తిస్తున్నారు. తొలిరోజైన శుక్రవారమే భక్తజనం పోటెత్తడంతో మూడు బృందాలు అప్రమత్తంగా ఉన్నాయి. శనివారం ఉదయం నుంచే యువతులు, మహిళలు వందల సంఖ్యలో వస్తుండటంతో వారి చుట్టూ కనిపించని రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు. గణేష్ మండపం సమీపంలో ఇద్దరు 'షి' బృందం సభ్యులు మహిళలు, యువతులతో మాట్లాడుతూ ఎక్కడైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? ఎవరైనా వేధించారా? ఉద్దేశపూర్వకంగా మీపై అనుచితంగా ప్రవర్తించారా? అంటూ ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలను సేకరిస్తున్నారు. కొంత ఇబ్బందికరంగా ఉందని ఎవరైనా చెబితే వెంటనే అక్కడున్న 'షి' బృందాలకు ఫోన్, వైర్‌లెస్‌సెట్ల ద్వారా సమాచారం పంపించి వారిని పట్టుకుంటున్నారు. సమాచారం ఇచ్చేవారితోనే కాకుండా రహస్య కెమెరాలతో పోకిరీల చేష్టలను చిత్రీకరించి అనంతరం వారిని కౌన్సెలింగ్ కేంద్రానికి తీసుకెళ్తున్నారు.

వీడియో.. ఆడియో సీడీల పంపిణీ...

పోకిరీలు, ఈవ్‌టీజర్ల పని పట్టేందుకే మేం విధులు నిర్వహిస్తున్నామంటూ భక్తులు, యువతులకు 'షి' బృందం సభ్యులు వివరిస్తున్నారు. గణేష్ మండపాల దగ్గర ఈ పోలీస్ గోలేంటి అనుకుంటారన్న ఉద్దేశంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. నగరంలో ఎక్కడైనా సరే ఈవ్‌టీజింగ్ ఎదుర్కొన్నా, పోకిరీలు వేధించినా తమకు సమాచారం అందించాలంటూ సూచిస్తున్నారు. దీంతోపాటు పోకిరీలు, ఈవ్‌టీజర్ల ఆగడాలు ఇలా ఉంటాయంటూ టీనేజర్లకు అవగాహన కల్పిస్తున్నారు. వ్యక్తిగతంగా ఇలాంటి ఇబ్బందులు ఇప్పటికే ఎదుర్కొనుంటే తమకు సమాచారం ఇస్తే ఈవ్‌టీజర్లను అరెస్ట్ చేస్తామంటూ అభయమిస్తున్నారు. మండపాల నిర్వాహకులకు వినాయక స్తోత్రాలతో కూడిన ఆడియో సీడీలను అందిస్తున్నారు. పాటలు, శ్లోకాల మధ్యలో 'షి' బృందం విధులు, మహిళలకు అండదండగా ఉన్న విధానాలను వివరించే పాటలను ఉంచారు. ఎల్సీడీ తెరలు ఏర్పాటు చేసిన మండపాల దగ్గర వీడియో సీడీలను పంపిణీ చేస్తున్నారు. భక్తుల సందర్శన ప్రత్యక్ష ప్రసారంతో పాటు మధ్యలో విరామం ఉన్నప్పుడు 'షి' బృందాల లఘుచిత్రాలను ప్రసారం చేస్తున్నారు. 'షి' బృందాలు తమదైన శైలిలో విధులు నిర్వహిస్తున్నాయని ఏసీపీ డి.కవిత తెలిపారు. రెండురోజుల పాటు పరిశీలించాక ఎక్కడెక్కడ భక్తుల రద్దీ ఎక్కువగా ఉందో గుర్తించామని అక్కడికి 'షి' బృందాలను పంపించి ఈవ్‌టీజింగ్, పోకిరీల బెడదలేకుండా చర్యలు చేపట్టనున్నామని వివరించారు.

గాడి తప్పిన ఫలితాలు!

నృత్యం, సంగీతంలో డిప్లొమ, సర్టిఫికెట్ కోర్సుల విద్యార్థుల ఎదురుచూపు ● పరీక్షలై మూడు నెలలైనా వెల్లడించని తెలుగు వర్సిటీ

ఈనాడు, హైదరాబాద్

ప్రవేశ పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాలు వెల్లడించి ప్రవేశాలు కల్పించే ప్రతి ప్రక్రియలోనూ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తీవ్ర జాప్యం చేస్తోంది. మూడేళ్లలో పూర్తి కావాల్సిన కోర్సు ఈ వర్సిటీలో నాలుగేళ్లు పడుతోందంటే విషయం అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులు ఒక ఏడాదిని వృథాగా వదులుకోవల్సి వస్తోంది. వర్సిటీ నేరుగా నిర్వహించే కోర్సుల్లోనే కాకుండా.. సంగీతం, నృత్యం వంటి సర్టిఫికెట్, డిప్లొమ కోర్సుల విషయంలోనూ ఇదే తాత్సారం చేస్తోంది. వాస్తవానికి సంగీతం, నృత్యం వంటి కోర్సులకు వర్సిటీ కేవలం పరీక్ష పత్రాల తయారీ, నిర్వహణ మాత్రమే చేస్తుంది. మిగతా పరిపాలన విషయాలన్నీ భాషా సాంస్కృతిక శాఖ చూస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంగీతం, నృత్యానికి సంబంధించి పలు ప్రాంతాల్లో సుమారు 15 కళాశాలలున్నాయి. హైదరాబాద్ గ్రేటర్ పరిధిలోనే ఎక్కువ కళాశాలలున్నాయి. వీటిల్లో వందల సంఖ్యలో విద్యార్థులు ఏటా డిప్లొమ, సర్టిఫికెట్ కోర్సుల్లో చేరుతున్నారు. డిప్లొమ, సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించి పరీక్షలు మే 15వ తేదీన ప్రారంభమై.. అదే నెల 25వ తేదీన పూర్తయ్యాయి. అయితే ఇప్పటివరకు ఈ కోర్సులకు సంబంధించి వార్షిక పరీక్షల ఫలితాలు తెలుగు వర్సిటీ వెల్లడించలేదు. దీంతో వేలాది మంది విద్యార్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఈ కోర్సుల్లో ఫలితాలు వస్తే తర్వాత ఇతర కోర్సుల్లో చేరేందుకు వెసులుబాటు ఉంటుందని విద్యార్థులు చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ ఫలితాల విషయంలో వర్సిటీ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని పలు కళాశాలల ప్రతినిధులు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

- వర్సిటీ స్థాయిలో ప్రతి కార్యక్రమానికి ఒక కాలవ్యవధిని యూజీసీ రూపొందించింది. ఎప్పుడు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలి, ఎప్పుడు ఫలితాలు వెల్లడించాలి? తదితరాలకు స్పష్టమైన క్యాలెండర్ ఉండాలని నిబంధనలు ఉన్నాయి. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడి విషయంలో స్పష్టమైన ఆదేశాలు వర్సిటీలకు యూజీసీ ఇచ్చింది. దీనికి అత్యవసరమైన పరిస్థితులు మినహా మిగతా సందర్భాల్లో తప్పకుండా పరీక్షల ఫలితాలను 45 రోజుల్లోపు ఇవ్వాల్సిందేనని నిబంధన ఉంది. తెలుగు వర్సిటీ ఇలాంటి నిబంధనలను పట్టించుకోవట్లేదని విద్యార్థుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సంగీతం, నృత్యం కోర్సులు చేస్తున్న విద్యార్థుల పరీక్షల ఫలితాల వెల్లడి విషయంలో కేవలం ఇద్దరి ముగ్గురు వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారి ఈ ఊసే పట్టించుకోకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. పరీక్షలు రాసిన తర్వాత వాటి ఫలితాలు ఎప్పుడు వస్తాయని విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూస్తారు. వార్షిక ఫలితాలు వెలువడితే తర్వాతి ఏడాది పాఠ్యాంశాలపై శ్రద్ధ పెట్టడానికి వీలుంటుందని విద్యార్థులు వివరిస్తున్నారు. ఆయా కోర్సుల్లో తర్వాతి ఏడాదుల్లో తరగతులు ప్రారంభమై రోజులు గడిచిపోతున్నా.. ముందు ఏడాది ఫలితాలు రాకపోవడం నిరుత్సాహానికి గురిచేస్తున్నాయని పలువురు వాపోతున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటా..

– ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం

సంగీతం, నృత్యం కోర్సుల పరీక్షలు జరిగి 90 రోజులైనా ఫలితాలు వెల్లడి కాకపోవడానికి సంబంధించి ఎవరి నిర్లక్ష్యం ఉందో చూసి వారిపై చర్యలు తీసుకుంటా. రెండు, మూడు రోజుల్లోనే పరీక్షల ఫలితాలు వెల్లడించేలా ఆదేశాలిస్తాను. ఇకపై జాప్యం లేకుండా అధికారులందరినీ అప్రమత్తం చేస్తాను.

చేతులు తడపందే చేయి పట్టరు!



- ☛ లేదంటే గంటల తరబడి నిరీక్షణ
- ☛ వ్యాధి నిర్ధరణ పరీక్షల్లో తీవ్ర జాప్యం
- ☛ నిమ్స్ ఆసుపత్రి సిబ్బంది చేతి వాటం

ఈనాడు, హైదరాబాద్

ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న మోహన్‌కు కొన్నాళ్లుగా వెన్నునొప్పి వస్తోంది. ఔషధాలు వాడితే తగ్గలేదు. నిమ్స్‌కు వెళ్లగా సీటి స్కాన్ చేయాలని సూచించారు. స్కానింగ్ కోసం ఓపీ కార్డు తీసుకొని ఉదయం 8 గంటలకు వెళ్లిన మోహన్‌కు మధ్యాహ్నం 1 గంట వరకు చూసినా పిలుపు రాలేదు. అతని కంటే వెనుకున్న వారంతా పరీక్షలు చేయించుకొని వెళ్తున్నారు. అనుమానం వచ్చి ఆరా తీయగా అక్కడ సిబ్బంది చేయి తడపందే పని కాదని తెలిసింది. మోహన్ సిబ్బందిని గట్టిగా నిలదీయగా అప్పటికప్పుడు స్కానింగ్ తీసి బయటకు పంపించి వేశారు.

ఒక్క మోహన్ విషయంలోనే కాదు. నిత్యం వందల సంఖ్యలో రోగులకు నిమ్స్ సిబ్బంది ఇలా చుక్కలు చూపిస్తున్నారు. ప్రతి సేవకు రోగుల నుంచి డబ్బులు వసూలు చేసే సిబ్బంది తీరుతో రోగులు విసిగిపోతున్నారు. డబ్బులు ఇస్తే చాలు...ఎంత ఆలస్యంగా వచ్చినా ముందే పరీక్షలు అయిపోతాయని రోగులు ఆవేదన చెందుతున్నారు. పరీక్షలకు రూ.వేలకు వేలు చెల్లించి మళ్లీ సిబ్బందికి ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఆర్ఎంవోలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక కొందరు సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా సేవలు అందిస్తున్న నిమ్స్‌లో అవినీతి జాడ్యం చివరికి ఆసుపత్రి ప్రతిష్ఠను బజారున పడేలా చేస్తోందని ఆరోపిస్తున్నారు.

నిమ్స్‌కు నిత్యం 1200-1500 మంది అవుట్ పేషెంట్లు విచ్చేస్తుంటారు. మరో 200 మంది ఆసుపత్రిలో చేరుతుంటారు. 27 వరకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతున్నాయి. కార్డియాలజీ, నెఫ్రాలజీ, యురాలజీ, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రోఎంటరాలజీ తదితర కీలక విభాగాలకు రోగుల తాకిడి ఎక్కువ. బయట ప్రైవేటు ఆసుపత్రులతో పోల్చుకుంటే దాదాపు 30 శాతం తక్కువకే సేవలు అందుతుంటాయి. ఉదాహరణకు ఇతర ఆసుపత్రిలో ఓపీ సేవలు పొందాలంటే రూ.500 నుంచి రూ.800 కన్సల్టేషన్ రుసుం చెల్లించాలి. నిమ్స్‌లో అది రూ.100 మాత్రమే. పైగా వారం రోజుల వరకు మళ్లీ కన్సల్టేషన్ రుసుం ఉండదు. ఇక వ్యాధి నిర్ధరణ పరీక్షలకూ ధర తక్కువ. బయట ల్యాబ్‌ల్లో ఎమ్మారై రూ.6నుంచి 7 వేలు ఉంటే నిమ్స్‌లో రూ.4వేల లోపే ఖర్చవుతుంది. ఆరోగ్యశ్రీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం, పింఛనుదారులు నిమ్స్‌లో చికిత్స తీసుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. నిత్యం 200-300 రకాల వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేస్తుంటారు. ముఖ్యంగా సీటి, ఎమ్మారై, అల్ట్రాసౌండ్ తదితర పరీక్షల వద్ద అధిక రద్దీ ఉంటోంది. దీనిని కొందరు సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారు. డబ్బులు చెల్లించిన రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బు ఇవ్వకపోతే సేవలు ఆలస్యంగా పొందాల్సి వస్తోంది.

ఆ పరీక్షలంటే నిరీక్షణే...

రద్దీ వల్ల సీటి, ఎమ్మారై పరీక్షలంటే రోగులకు దడ పుడుతోంది. ఈ పరీక్షలకు కనీసం వారం రోజుల పాటు నిరీక్షించాల్సిందే. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, ఇతర రోగులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. నిరీక్షించలేక కొందరు బయటి ల్యాబ్‌లో అధిక డబ్బులు చెల్లించి పరీక్షలు చేయించుకుంటున్నారు. ఒక క్రమ పద్ధతి అంటూ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతోంది. చాలా రోగాల నిర్ధరణకు సీటి, ఎమ్మారై, అల్ట్రాసౌండ్ తదితర పరీక్షలు కీలకం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పకడ్బందీగా ఈ సేవలను అందేటట్లు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.



కుత్బుల్లాపూర్‌లోని హెచ్ఎంటీ క్రీడా మైదానం

వాడుకోని ఆడుకోమన్నా..!

- క్రీడా స్థలాలు ఇస్తామన్నా ముందుకు రాని పాఠశాలలు
- జీహెచ్ఎంసీ పిలుపునకు స్పందన అంతంతమాత్రమే
- స్థలాభావంతో ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్

క్రీడామైదానాలను చౌకగా లీజుకు ఇస్తామంటే ముందుకురాని పాఠశాలల వారు ఉంటారా? జీహెచ్ఎంసీ ఇచ్చిన పిలుపునకు పాఠశాలల నుంచి వచ్చిన అరకొర స్పందన చూస్తుంటే అవుననే సమాధానం వస్తోంది. నిబంధనల ప్రకారం పాఠశాలకు క్రీడామైదానం కలిగి ఉండాలన్న భావనతో కొందరు పాఠశాలల యజమానులు నామమాత్రంగా మైదానాలను లీజుకు తీసుకోవడానికి ముందుకు వస్తుండగా.. రాళ్లు రప్పలు, పిచ్చి మొక్కలతో ఎగుడు దిగుడుగా ఉన్న ఆయా మైదానాలను లీజుకు తీసుకోవడం వల్ల ఒనగూడే ప్రయోజనమేముంటుందన్న భావనతో మరి కొందరు విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది.

ఇలా నమోదు చేసుకోవాలి

క్రీడామైదానాలు కావాల్సిన పాఠశాలలు ముందుగా రూ.500 రుసుము చెల్లించి తమ పాఠశాల పేరును జీహెచ్ఎంసీలో నమోదు చేసుకోవాలి. అనంతరం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ పాఠశాలకు దగ్గరలో స్థలం కేటాయిస్తారు. ఆ పాఠశాల తమకు కేటాయించిన సుమారు 500 చ.మీ. స్థలానికి సాలీనా(75 గంటల పాటు వినియోగించుకోవడానికి) రూ.10,000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల విషయంలో మాత్రం జీహెచ్ఎంసీ చిన్నచూపు చూస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారానికి ఐదు రోజులు ప్రైవేటు పాఠశాలకు మైదానాలను కేటాయిస్తున్న అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం ఉచితంగా వారానికి ఒక రోజు మాత్రమే కేటాయించడంపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముందుకొచ్చింది 20 శాతం పాఠశాలలే

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు కేవలం 20 శాతం విద్యా సంస్థలు మాత్రమే క్రీడా స్థలాల లీజు కోసం జీహెచ్ఎంసీలో తమ పాఠశాలల పేర్లను నమోదు చేసుకున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల కనీసం 1000 చ.గ. వైశాల్యంతో కూడిన క్రీడామైదానం కలిగి ఉండాలి. లేని పక్షంలో ఆ పాఠశాలకు గుర్తింపునిచ్చే అవకాశం కూడా ఉండదు. కాని జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రం ఇందుకు భిన్నంగా క్రీడా మైదానాలు లేకుండానే ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తున్నాయి. ఆయా పాఠశాలల్లో చదివే పిల్లలకు క్రీడల పట్ల మక్కువ ఉన్నా మైదానాలు అందుబాటులో లేక ఆటలకు దూరమవుతూ మానసికోల్లాసాన్ని కోల్పోతున్నారు. ఆలాంటి పాఠశాలలకు జీహెచ్ఎంసీ వారు లీజు పద్ధతిన క్రీడా మైదానాలను ఇవ్వడానికి ముందుకొచ్చింది. గత ఏడాది సర్కిళ్ల వారీగా సర్వే నిర్వహించి ఖాళీగా ఉన్న సుమారు 521 క్రీడామైదానాలను ఎంపికచేసి లీజుకు ఇవ్వడానికి సిద్ధం చేసింది. వాటిని వినియోగించుకొనేందుకు కేవలం 509 పాఠశాలల యజమానులు మాత్రమే ముందుకొచ్చారు. దీంతో గత ఏడాది సుమారు 80 శాతం మైదానాలు ఖాళీగానే ఉండిపోయాయి. ఈసారి కూడా వారి నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవడంతో క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటనే ప్రశ్న తలెత్తుతోంది.

స్వయంగా వెళ్లి విన్నవించినా..

జీహెచ్ఎంసీ క్రీడా విభాగం అధికారులే స్వయంగా పాఠశాలలకు వెళ్లి స్థలాలను లీజుకు తీసుకొమ్మని అభ్యర్థిస్తున్నా స్పందన లభించడంలేదు. పాఠశాలలు ప్రారంభమై రెండున్నర నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు కేవలం 189 పాఠశాలల యాజమాన్యాలు మాత్రమే క్రీడా మైదానాలను లీజుకు తీసుకోవడానికి ముందుకొచ్చినట్లు అధికార వర్గాల సమాచారం. జీహెచ్ఎంసీ లీజుకు ఇవ్వడానికి సిద్ధం చేసిన కొన్ని మైదానాలు రాళ్లు, రప్పలు, పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమీపంలో తాగునీటి సౌకర్యమూ లేకపోవడంతో లీజుకు తీసుకోవడానికి పాఠశాలలు ముందుకు రావడంలేదు. సమతలంగా ఉన్న మైదానాలను కొందరు లీజుకు తీసుకుంటున్నా వాటిని వినియోగించుకుంటున్న దాఖలాలు ఉండటంలేదు. వ్యాయామోపాధ్యాయులు లేక కొందరు.. మార్కులు, గ్రేడ్‌లే లక్ష్యంగా విద్యాబోధన చేస్తూ మరికొందరు... విద్యార్థులకు మైదానాల ముఖం కూడా చూపకపోవడంతో విద్యార్థులు మానసికోల్లాసానికి నోచుకోవడంలేదు.

జీహెచ్ఎంసీ పరిధిలో పాఠశాలలు, మైదానాల పరిస్థితి

ప్రభుత్వ పాఠశాలలు	812
ప్రైవేటు పాఠశాలలు	5850
చదువుతున్న విద్యార్థుల సంఖ్య	2.16 లక్షలు
క్రీడా స్థలాలు కలిగిన పాఠశాలలు	30 శాతం
అందుబాటులో ఉన్న క్రీడా మైదానాలు	521
లీజుకు సిద్ధంగా ఉన్న క్రీడా స్థలం	12,53,604 చ.మీ.
క్రీడా స్థలాల కోసం నమోదు చేసిన పాఠశాలలు	20 శాతం

బల్దియా పరిధిలో జోన్ల వారీగా క్రీడామైదానాలు

జోన్లు	మైదానాలు	విస్తీర్ణం(చ.మీ.లలో)
మధ్య	222	3,92,231
తూర్పు	69	91,971
పశ్చిమ	61	1,92,728
ఉత్తర	66	2,95,060
దక్షిణ	103	2,81,614



కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను నల్లచెరువు రోడ్డు పక్కన ఆడిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

మాళ్లలోనూ మద్యం పరవళ్లు!

కొత్త విధానంపై అబ్కారీ శాఖ కసరత్తు

ఇప్పటికే నగరంలో మంచినీళ్ల కంటే మద్యమే సులువుగా అందుబాటులో ఉంటోందనే విమర్శ ఉంది. కొత్తగా షాపింగ్‌మాళ్లలోను బీర్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా రూపొందించనున్న మద్యం పాలసీలో దీనికి స్థానం కల్పించనున్నారు. ఆల్కహాల్ తక్కువ శాతం ఉన్న బీర్లు తదితరాలను షాపింగ్‌మాళ్లలో అమ్మేందుకు అనుమతించాలా? వద్దా? అనే అంశంపైనా ఆబ్కారీ శాఖ పలువురి సూచనలు, సలహాలు తీసుకుంటోంది.



క్షేత్రస్థాయిలో అభిప్రాయాల సేకరణ

ఈనాడు, హైదరాబాద్

ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 10 వేల జనాభాకు ఒక మద్యం దుకాణం ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 30 వేల జనాభాకు ఒక దుకాణం ఉంది. వీటిల్లో మార్పులు చేర్పులు చేయాలా అనే అంశంపైనా అధికారులు అభిప్రాయాలు సేకరిస్తున్నారు. కొత్తగా అమలులోకి తచ్చే మద్యం పాలసీ రూపకల్పనలో రెండేళ్ల విధానం కూడా తెరమీదకు వచ్చినట్లు సమాచారం. ఇప్పటివరకు ఏడాదికి అనుమతి ఇచ్చి తర్వాతి ఏడాదికి పొడిగిస్తూ వస్తోంది. అయితే, ఈసారి అదేవిధానాన్ని అమలు చేయాలా? రెండేళ్లకు ఇవ్వాలా అనేది క్షేత్రస్థాయి అధికారుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు తీసుకుంటున్నారు. కాస్త ఆలస్యమైనా, కొత్తగా రూపొందించే మద్యం పాలసీపై ఎటువంటి విమర్శలు ఉండకూడదనే ఆలోచనతో సమగ్రంగా ఆబ్కారీశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

జాతీయ రహదారుల డీనోటిఫై..

జాతీయ రహదారులకు ఇరువైపులా 500 మీటర్ల దూరంలోపు మద్యం దుకాణదారులు ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మున్సిపాలిటీ పరిధిలో ఈ నిబంధనకు మినహాయింపు ఇచ్చినట్లు తీర్పులో ఉందని పలువురు దుకాణదారులు ఆబ్కారీ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు. దీనిపై న్యాయనిపుణుల సలహా మేరకు నిర్ణయం తీసుకుంటామని దుకాణదారులకు అధికారులు చెప్పి పంపించినట్లు సమాచారం. మద్యం దుకాణాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలైతే జిల్లాలతోపాటు నగరంలో చాలా దుకాణాలు మూసివేయాల్సిందే. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2,144 మద్యం దుకాణాలు, 800 బారులు, 27 క్లబ్బులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జాతీయ రహదారికి ఇరువైపులా మద్యం దుకాణాలు 500 మీటర్లు లోపు ఉన్నవాటిని అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 1120 మద్యం దుకాణాలు, 395 బారులు, 12 క్లబ్బులు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్నట్లు తేల్చారు. వీటన్నింటినీ మూసివేస్తే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంలో పలు రహదారులను జాతీయ రహదారుల జాబితా నుంచి తొలగించడానికి రాష్ట్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొన్నింటికి ఇప్పటికే మినహాయింపు లభించింది. మరికొన్ని జాతీయ రహదారులకు మినహాయింపు రావాల్సిఉంది. ఇప్పటికే లైసెన్స్ ఇచ్చేసిన నేపథ్యంలో వీటి గడువు ముగిసే వరకు వేచిచూసి కొత్తవి ఇచ్చేటపుడు అనుమతి ఇవ్వకూడదనే అంచనాలో ఆబ్కారీ శాఖ ఉంది. కొత్తమద్యం పాలసీపై ఎటువంటి విమర్శలు రాకుండా ఉండేందుకు అన్నిస్థాయిల అధికారుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు తీసుకుంటున్నారు. ఈ కసరత్తు అంతా త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటేనే అమలులోకి రానుంది.



దుకాణాల సంఖ్యపైనా మల్లగుల్లాలు

ప్రస్తుతం ఉన్న స్లాబ్‌ల విధానంలో ఏవైనా మార్పులు.. చేర్పులు అవసరమా? కొత్తగా ఎన్ని మద్యం దుకాణాలకు అవకాశాలున్నాయి? ప్రస్తుతం ఉన్న దుకాణాలు సరిపోతాయా? తదితర విషయాలను ఆరా తీస్తున్నారు. ఇటీవల కొన్ని దుకాణాలకు ఒక్క దరఖాస్తు కూడా దాఖలుకాని వాటి విషయంపై ఏం చేయాలనే దానిపైనా మల్లగుల్లాలు పడుతున్నారు. సెప్టెంబరు 31లో మద్యం దుకాణాల లైసెన్స్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త పాలసీని తయారు చేస్తున్నారు. ప్రస్తుతం నడుస్తున్న దుకాణాలకు జూన్ లోనే గడువు ముగిసిపోయినప్పటికీ మూడు నెలలపాటు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ గడువు కూడా వచ్చే నెలాఖరుతో ముగిసిపోనుంది. అక్టోబరు నుంచి మద్యం దుకాణాలకు కొత్తగా లైసెన్స్‌లు ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి పలు మార్పులు చేర్పులతో కొత్తపాలసీని ఆబ్కారీశాఖ రూపొందిస్తోంది.

TENTH Mathematics

ప్రతిభ

Polynomials

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Write a cubic polynomial...

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}y - 2$

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to p (x) $= bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial writh three terms that has no real zeros.

A: The Quadratic polynomial writh three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; 4ac = 4 × 2 × 5 = 40 > 9.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II   2) Only II

3) Only II & III   4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II   2) Only I & III

3) Only II & III   4) All I, II & III   5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I   2) Only II   3) Only II & III

4) Only I & III   5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three   2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II   2) Only II & III   3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm.   2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm.   4) Cannot be determined

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8   2) 99.9   3) 66.6

4) Cannot be determined   5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm   2) 12 cm   3) 10 cm

4) 15 cm   5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.


1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- ★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.




1



2

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b



c



నవ్వుల జల్లులు!



టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?
రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?
కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: 'ము'
చెప్పుకోండి చూదాం: 1. నోయిడా 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1


సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

సీపీఎస్ రద్దు చేసే వరకు అవిశ్రాంత పోరు

పరిగి: ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం రద్దయ్యే వరకు అవిశ్రాంతంగా పోరాటం కొనసాగిస్తామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హెచ్.శివకుమార్, కె.కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన పీఆర్టీయూ మండల శాఖ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1సెప్టెంబరు 2004 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తింపజేసిన సీపీఎస్‌ను రద్దు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పింఛను ఉద్యోగికి భరోసాను కల్పించేందుకు సెప్టెంబరు 1న నల్లబ్యాడ్జీలతో మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అతి త్వరలో పండిత్, పీఈటీల పదోన్నతులు, డైట్ జూనియర్ అధ్యాపకుల పదోన్నతులు ఉపాధ్యాయులకు దక్కే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. 1జులై 2018 నుంచి పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి నూతన స్కేలును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు టి.వెంకటయ్య, ఎస్.వెంకటయ్య, జి.కృష్ణయ్య, రామాంజనేయులు, వీరేశం, శ్రీశైలం, ఉస్మాన్‌అలీ, బాలకృష్ణారెడ్డి, నారాయణ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

1098 చొరవతో నిలిచిన బాలిక పెళ్లిచూపులు

దౌల్తాబాద్: మండలంలోని దేవర్‌పస్లావాద్ గ్రామానికి చెందిన ఓ అంగన్‌వాడీ కార్యకర్త తమ మైనర్ కూతురుకు ఆదివారం పెళ్లి సంబంధం కార్యక్రమాన్ని చేపట్టారు. వెంటనే గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో నిశ్చితార్థం నిర్వహిస్తున్నారని 1098కు సమాచారం అందించారు. దీంతో ఆ సంస్థ ప్రతినిధి హన్మంతురెడ్డి గ్రామానికి చేరుకుని విచారించారు. అంగన్‌వాడీ కార్యకర్తచే బాలిక విషయంలో లిఖితపూర్వకంగా రాయించుకున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటొ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు – **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI – **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO – **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.


పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయ లోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైఫర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షాభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.


పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.